ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్య ధోరణి విడనాడాలి

విశాలాంధ్ర-రాయచోటి: ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రజల సమస్యల పట్ల నిర్లక్ష్య ధోరణి వీడి వాటిని బాధ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం-పిజి ఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు.

2లో

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

మంగళవారం, 20 మే 2025 | 8 పేజీలు

ఉద్యోగం అందుకోవడం కాదు.. ఉద్యోగాలు అందించే స్థాయికి ఎదగాలి

- జిల్లా ఇంచార్జి మంత్రి సవిత
- జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలతో కలిసి పి4 స్టార్టప్ కడప ఎంట్రప్రెన్యూర్‌షిప్ సెంటర్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: నేటి యువత ఉద్యోగం అందుకునే స్థాయి నుండి ఉద్యోగాలు అందించే స్థాయికి ఎదగాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యం అని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖామంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి ఎస్.సవిత పేర్కొన్నారు. సోమవారం కడప ఆర్ట్స్ కాలేజ్ సమీపంలో ఏర్పాటు కానున్న "స్టార్టప్ కడప ఎంట్రప్రెన్యూర్‌షిప్ సెంటర్" నిర్మాణానికి జిల్లా ఇంచార్జి మంత్రి సవిత భూమి పూజ, శంఖుస్థాపన చేశారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో మంత్రితో పాటు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, రాష్ట్ర ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే ఆర్.మాధవి రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసులు రెడ్డి, జేసీ అదితిసింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ... అభివృద్ధి అంటేనే ప్రతి ఒక్కరికీ గుర్తొచ్చేది చంద్రబాబు నాయుడు అన్నారు. స్టార్ట్ ఆప్ కడప కార్యక్రమాన్ని మన జిల్లాలో ప్రప్రథమంగా ఏర్పాటు కావడం మన అదృష్టం అన్నారు. అధునాతన సదుపాయాలతో అన్ని రకాల మౌలిక వసతులతో రూపుదిద్దుకోనున్న కడప స్టార్ట్ అప్ కేంద్రం.. యువ స్టార్టప్ వ్యవస్థాపకులు, ఫ్రీలాన్సర్లు, చిన్న, మధ్యతరహా వ్యాపార సంస్థల అభివృద్ధికి పునాది వేస్తూ, కడపను వ్యాపార అవకాశాల కేంద్రంగా తీర్చిదిద్దేశగా కీలక పాత్ర పోషించనుందన్నారు. 25,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో పి3 అంతస్తులతో, పిఈబి టెక్నాలజీ ఆధారంగా ఈ స్టార్ట్ అప్ కేంద్ర భవన నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. స్టార్టప్ కడప కేంద్రం యువతలో నైపుణ్యాలను పెంపొందిస్తూ, నూతన ఆవిష్కరణను ప్రోత్సహించడమే కాక, ఆలోచనలను అభివృద్ధి చెందిన వ్యాపారాల వరకు అన్ని దశల్లో స్టార్టప్‌లకు మద్దతు అందించే లక్ష్యంతో ముందుకెళ్తుందన్నారు. రాయలసీమ జిల్లాల్లోని యువత స్టార్ట్ అప్ కడప సెంటర్ ద్వారా రాష్ట్ర.ప్రభుత్వం అందించే సేవలను సద్వినియోగం చేసుకుని.. వారి కుటుంబాల ఆర్థిక పురోభివృద్ధికి తోడ్పడాలన్నారు. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.. అత్యాధునిక వసతులతో రూ. 10 కోట్లు అంచనా వ్యయంతో ఈ స్టార్ట్ అప్ సెంటర్ నిర్మాణం చేపట్టడం జరుగుతోందన్నారు. ఇందుకు గాను స్థానిక షిర్డీసాయి ఏక్ట్రికల్స్ రూ.4 కోట్లు విరాళం అందించిందన్నారు. "స్టార్టప్ కడప" కేవలం ఒక భవనం మాత్రమే కాదని.. ఇది యువత కలలకు రూపురేఖలు ఇచ్చే వేదిక అన్నారు. కడపను పారిశ్రామిక, సాంకేతిక దిశలో ముందుకు నడిపించేందుకు ఇది ఒక మంచి విజ్ఞాన, ఉద్యోగ, ఉపాధి వనరుగా ఉపయోగపడనుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే ఆర్. మాధవి రెడ్డి మాట్లాడుతూ... రాయలసీమ ప్రాంత నడిబొడ్డున ఉన్న కడప నగరంలో రూపుదిద్దుకుంటున్న పీ-4 స్టార్ట్ అప్ కడప భవన నిర్మాణం భవిష్యత్తులో యువతకు గొప్ప ఉపాధి వనరుగా మరనుందన్నారు. కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంటి నుండి ఒక ఎంటర్ప్రెన్యూషిప్ ను తీసుకురావాలనే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలు.. నేటి యువత బంగారు భవిష్యత్తుకు బాటలు వేయనుందన్నారు. జేసీ అదితిసింగ్ మాట్లాడుతూ "స్టార్టప్ కడప ఎంట్రప్రెన్యూర్‌షిప్ సెంటర్" మన జిల్లా యువతకు చేరువలో రూపుదిద్దుకోవడం సంతోషమన్నారు. తెదేపా.పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్. శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ కడపలో స్టార్ట్ అప్ సెంటర్ ద్వారా.. స్థానిక యువతలో ఉన్న సృజనాత్మకతను వెలికితీసి.. వారి ఆలోచనలకు సరికొత్త రూపం కల్పిస్తూ ఎంటర్ప్రెన్యూషిప్ అవకాశాలు కల్పించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్, పీఆర్, బీసీ సంక్షేమ శాఖ, సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ చొరవతో దారి సమస్య పరిష్కారం

విశాలాంధ్ర-రాయచోటి: ప్రజల సమస్యలను అవగాహన చేసుకుని సమస్య మూలాలలోకి వెళ్లి వాటిని పరిష్కరించడానికి బాధ్యతగా కృషి చేసిన అధికారుల పట్ల కృతజ్ఞతతో పాటు ప్రభుత్వం పట్ల కూడా ప్రజలలో ఒక భరోసా, విశ్వాసం ఏర్పడుతుంది. ఇందుకు నిదర్శనంగా అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి చూపిన చొరవతో గ్రామంలో సంవత్సరాలుగా నెలకొన్న దారి సమస్యకు పరిష్కారం లభించినందుకు గ్రామస్తులందరూ తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే కలికిరి మండలం పారపట్ల గ్రామం కూరపల్లిలో 100 ఎకరాలకు తరతరాలుగా వెళ్లే పొలం దారిని గత రెండేళ్ల క్రితం కొద్దిమంది మూసేశారు. అప్పటినుంచి పొలానికి దారి విషయమై గ్రామంలోని కొన్ని విభేదాల కారణంగా సమస్య క్లిష్టమై పరిష్కారం కాకుండా ఉంది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజల సమస్యలు పరిష్కరించడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పిజిఆర్ఎస్ కార్యక్రమంలో గ్రామస్తులు అర్జీ సమర్పించారు. సమస్య పరిష్కారానికి అత్యంత చొరవ చూపిన జిల్లా కలెక్టర్ ను సోమవారం రాయచోటి కలెక్టరేట్లో జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో సదరు గ్రామస్తులు కలిసి శాలువను బహుకరించి తమ కృతజ్ఞతలు తెలిపారు. పిజిఆర్ఎస్, రెవిన్యూ సదస్సుల వల్ల గ్రామంలో మేలు జరిగిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా క్లిష్టంగా మారిన ప్రజల సమస్యకు సామరస్య పరిష్కారం చూపడంలో చొరవ చూపిన కలికిరి మండల తాసిల్దారు మహేశ్వరి బాయ్ ని కూడా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జేసి ఆదర్శ్ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదన్ రావు, కూరపల్లి గ్రామస్తులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-వేంపల్లి: ఎప్పుడెప్పుడాని ఎదురుచూస్తున్న నైరుతీ రుతుపవనాలు వచ్చేస్తున్నాయి. ఈ దఫా ముందస్తుగానే రాష్ట్రంలో ప్రవేశించనున్నట్లు వాతావరణశాఖ అధికారులు వెల్లడిస్తున్నారు. ఏడాదికి రెండు పర్యాయాలు రుతుపవనాలు ప్రవేశిస్తాయి. జూన్‌లో మొదలయ్యే వాటిని నైరుతీ అని సెప్టెంబరులో ప్రవేశించే ఈశాన్య రుతుపవానలను పిలుస్తారు. జూన్‌లో ప్రవేశించే రుతుపవనాల ప్రభావం వల్ల వర్షాలు వస్తే అవి ఖరీఫ్‌లో సాగించే వివిధ రకాలకు ఎంతో ఉపయోగపడతాయి. సెప్టెంబరులో వచ్చే రుతుపవనాలు రబీలో సాగించే పంటలకు దోహదపడతాయి. ఈ రెండు రుతుపవనాల ప్రభావం పంటలపై ఆధారపడి ఉంది. ఈ రెండింటి వల్ల మంచి వర్షాలు వస్తే రైతులు కొంత వరకు గట్టెక్కే అవకాశం ఉంది. అలాగే కొంత వరకు నీరు నిల్వ ఉంటుంది. అటువంటి నైరుతీ రుతుపవనాలు ముందుగా అంటె బహుశా ఈ నెలాఖరుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తాకే అవకాశం ఉన్నట్లు వాతావరణశాఖ చెబుతోంది. ప్రస్తుతం వాతావరణం కూడా మారింది. ఎండలు తగ్గిచల్లటి వాతావరణం చోటు చేసుకుంది. ఇదివరకు తీవ్ర ఎండలకు, ఉష్ణోగ్రతలకు అలసి సొలసిపోయిన ప్రజలందరూ చల్లటి వాతావరణంలో ఊపిరి పీల్చుకుంటున్నారు. ప్రకృతి సహజ సిద్ధంగా ప్రతి ఏటా జూన్ నెలలో నైరుతి రుతుపవనాలు ప్రవేశిస్తాయి. ఈ దఫా మాత్రం ముందుగా అంటే మే ఆఖరిలో ప్రవేశించడం. ఈ రుతుపవనాల ప్రభావం వల్ల వర్షాలు కూడా కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు చెప్పడం శుభపరిణామం. నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయి. నైరుతి త్వరలో కేరళను తాకనున్నాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. దేశవ్యాప్తంగా పలు చోట్ల భారీ వర్షాలు కురుస్తున్న విషయం తెలిసిందే. ఈ వర్ష ప్రభావం పై ఐఎండీ ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేస్తూనే ఉంది. ఈ తరుణంలో తాజాగా ఐఎమ్‌డి కీలక ప్రకటన చేసింది. ఈ నెల 22న అండమాన్‌ను, 26న శ్రీలంకను తాకవచ్చని ముందుగా ఐఎండీ అంచనా వేసింది. ప్రజెంట్ శ్రీలంక అండమాన్లలో విస్తరించినట్లు తెలిపింది. మరోవైపు పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. రుతుపవనాలు మరో నాలుగైదు రోజుల్లో వేగంగా కదులుతాయని తెలిపింది. దీని ప్రభావంతో రాగల రోజుల్లో తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరించింది. ఇప్పటికే ఏపీలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. బలమైన ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో వర్షాలు పడుతున్నాయి. వాతావరణ మార్పుల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ అధికారులు కోరినట్లు సమాచారం.

సిపి బ్రౌన్ లైబ్రరీ సేవలు అభినందనీయం

- సీపీ బ్రౌన్ గ్రంథాలయ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన, భూమిపూజ చేసిన మంత్రి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: భాషా, సాహిత్య సంపదను భావితరాలకు వారసత్వ సంపదగా అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని, ఆ దిశగా సిపి బ్రౌన్ గ్రంథాలయం విశేష కృషి చేస్తోందని.. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జ్ మంత్రి ఎస్. సవిత పేర్కొన్నారు. రెండు రోజుల జిల్లా పర్యటనలో భాగంగా సోమవారం కడప లోని.. యోగి వేమన విశ్వవిద్యాలయం అనుబంధంగా ఉన్న సి.పి.బ్రౌన్ భాషా పరిశోధనా కేంద్రం అదనపు నూతన భవన నిర్మాణానికి జిల్లా ఇంచార్జ్ మంత్రి ఎస్. సవిత భూమిపూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మంత్రితో పాటు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే ఆర్. మాధవి రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, జేసీ అదితిసింగ్, తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి, యోగివేమన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సిలర్ అల్లం శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ డా.పద్మ, తదితరులు హాజరయ్యారు. అనంతరం గ్రంథాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సవితమ్మ మాట్లాడుతూ తెలుగు భాషా సాహితీ సౌరభంలో మణి దీపంలా వెలుగొందుతున్న సి.పి.బ్రౌన్ భాషా పరిశోధనా కేంద్రాన్ని సందర్శించడం తనకు చాలా సంతృప్తినిచ్చిందన్నారు. కడప అంటే ఇతర ప్రాంత ప్రజలకు చిన్నచూపు ఉందని, కానీ బ్రౌన్ గ్రంథాలయం లాంటి విజ్ఞానసౌధం ఆ అపనిందను రూపు మాపేలా వెలసిందన్నారు. కడప జిల్లా పారిశ్రామికంగా, సహజ వనరుల పరంగా ఎలాంటి కొరత లేకుండా పుష్కలంగా ఉందన్నారు. ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ.. పి-4 విధానం ద్వారా జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తాం అన్నారు. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.. తెలుగు భాషా ప్రియులకు సిపి బ్రౌన్ చేసిన సేవలు మరువలేనివన్నారు. సి.పి.బ్రౌన్ ఈస్ట్ ఇండియా ఉద్యోగిగా మన దేశానికి వచ్చి తెలుగు నేర్చుకోవడమే కాకుండా.. తెలుగు భాషను ఆంధ్రరాష్ట్ర వ్యాప్తంగా పారిమళింపజేసిన మహోన్నతమైన వ్యక్తి అన్నారు. ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి మాట్లాడుతూ.. యోగి వేమన విశ్వవిద్యాలయం అనుబంధంగా ఉన్న.. సి.పి.బ్రౌన్ భాషా పరిశోధనా కేంద్రం విస్తరణాభివృద్ధికి, యూనివర్సిటీ భాషా పరిశోధక యంత్రాంగం చేస్తున్న సేవలు అభినందనీయం అన్నారు. కమలాపురం ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ... ఎందరో మహనుభావులు సిపి బ్రౌన్ గ్రంథాలయం స్థాపనకు కృషి చేశారని తెలిపారు. వైవియు విసి అల్లం శ్రీనివాస రావు మాట్లాడుతూ తెలుగు భాషా సాహిత్యాలకు ప్రధాన కేంద్రంగా సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రాన్ని తీర్చిదిద్దుతామన్నారు. నూతన భవనాన్ని అత్యాధునిక సదుపాయాలతో పాఠకులకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, కే ఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి, బ్రౌన్ గ్రంథాలయ సలహామండలి సభ్యులు జానమద్ది విజయభాస్కర్, బ్రౌన్ గ్రంథాలయ సంచాలకులు డా. జి. పార్వతి, లైబ్రరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్య ధోరణి విడనాడాలి

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారం పై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగుతోం దన్నారు. ప్రతి సమస్యను, ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్‌ను ప్రభుత్వం సీరియస్‌గా పరిశీలిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదనరావు, రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, ఎస్‌డిసి రాఘవేంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మిని మహనాడును విజయవంతం చేయాలి

- చైర్మెన్ ముక్కా రూపానందరెడ్డి

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: నియోజకవర్గ అసెంబ్లీ కేంద్రం కోడూరులో రాజంపేట రోడ్డులోని రాజ్ కన్వెన్షన్ హాల్‌లో మంగళవారం ఉదయం 10 గంటలకు కడప కుడ డెవలప్మెంట్ అథారిటీ చైర్మెన్ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి అధ్యర్యంలో జరిగె తెలుగుదేశంపార్టీ మిని మహనాడును విజయవంతం చేయాలని తెలుగు మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి తనయులు విశాల్ రెడ్డి సాయివికాస్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిని మహనాడులో కార్యకర్తల నుండి, నాయకుల నుండి వచ్చిన అభిప్రాయాలను కీలక అంశాలను అన్నిటినీ ఈ నెల 27,28,29 తారీఖులలో కడప నగర శివారు పబ్బాపురంలోని 125 ఎకరాలలో జరిగే 43వ రాష్ట్ర మహనాడు దృష్టికి తీసుకుపోవడం జరుతుందన్నారు. జనసమీకరణ కోసం తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధిష్టానం నియమించిన నియోజకవర్గ ఇన్చార్జి దీపక్ రెడ్డి హాజరవుతారని పేర్కొన్నారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మిని మహనాడుకు నియోజకవర్గం నుంచి కార్యకర్తలు,నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సింగమాల రఘునాథరెడ్డి, తనయులు విశ్వనాథ్ రెడ్డి, మహేంధర్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి మరియు బత్తిన వేణుగోపాల్ రెడ్డి, పిఎస్ వేణు,చరణ్, గుండాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'వేసవి వినోదం' జన విజ్ఞాన వేదిక సమ్మర్ క్యాంపు ప్రారంభం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సోమవారం కడపలోని ఆర్మ్ నగర్ లో ఉన్న ఉర్దూ పాఠశాలలో 'వేసవి వినోదం' పేరిట సమ్మర్ క్యాంపును ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు సమీర్ బాష అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి యు.టి.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మి రాజా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ వేసవి వినోదం పేరిట ప్రారంభించిన సమ్మర్ క్యాంపు పిల్లల బుద్ధిని వికసింపజేసే ఒక సృజనాత్మక వేదిక అని పేర్కొన్నారు. జె.వి.వి నగర అధ్యక్షులు శివరాం మాట్లాడుతూ మన సమాజంలో ప్రజలలో విజ్ఞానాన్ని నింపాలన్న లక్ష్యంతో జనవిజ్ఞాన వేదిక పనిచేస్తుందన్నారు. పిల్లల్లో ఆలోచన సామర్థ్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని ఐద్వా అధ్యక్షురాలు ఐవన్ సుబ్బమ్మ పేర్కొన్నారు. ఈ సమ్మర్ క్యాంపు జూన్ 5వ తేదీ వరకు కొనసాగుతుందని ఇందులో చిత్రలేఖనం, మ్యాజిక్, సైన్స్ ప్రయోగాలు, ఓరిగామి, పాటలు, మట్టి బొమ్మల తయారీ మొదలగు అంశాలపై నిష్ణాతులైన రిసోర్స్ పర్సన్స్ చేత అవగాహన కల్పించడం జరుగుతుందని, విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో హాజరై దీనిని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు, పాఠశాల చైర్ పర్సన్ మహబూబ్ బాషా, ఇంగ్లీష్ ఉపాధ్యాయులు గఫూర్, రిసోర్స్ పర్సన్స్ శ్రీనివాసులు రెడ్డి, రంగనాయకులు, కామేశ్వరమ్మ, లక్ష్మీదేవి విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎన్నికల విధులు హాజరు కాని వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకూడదని మనవి

- ఫ్యాప్టో కడప జిల్లా శాఖ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: 2024 సాధారణ ఎన్నికల్లో వివిధ అనారోగ్య కారణాలతో విధులకు హాజరు కాలేక పోయిన ఉపాధ్యాయులకు ప్రస్తుతం జరుగు ప్రమోషన్స్ ట్రాన్స్ఫర్లలో వారికి అవకాశం కల్పించాలని ఫ్యాప్టో కడప జిల్లా చైర్మెన్ ఇలియాస్ భాష సెక్రెటరీ జనరల్ రాళ్లపల్లి అబ్దుల్లా డిఇఓని కోరారు. ఇంతవరకు గతంలో జరిగిన సాధారణ ఎన్నికలకు కొంతమంది ఉపాధ్యాయులు వ్యక్తిగత కారణాలతో, అనారోగ్య కారణాలతోనూ విధులకు హాజరు కాలేని పక్షంలో రిజర్వులో ఉన్న సిబ్బందితో విధులు నిర్వహించేవారు అంతేకాని ఇలా ఆర్టికల్ ఆఫ్ చార్జెస్ వారిపై బనాయించి పెండింగ్లో ఉన్నాయని తెలుపుతూ జరుగనున్న పదోన్నతి, బదిలీల్లో అవకాశం లేకుండా చేయడం న్యాయసమ్మతం కాదని వారిపై మానవతా దృక్పథంతో అనారోగ్యంగా, వ్యక్తిగత కారణాలతో ఎన్నికల విధులకు హాజరు కాని ఉపాధ్యాయులకు అవకాశం కల్పించాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు టీ.ఖాదర్ బాషా, కే.నరసింహారావు మహబూబ్ బాషా, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పాలకొండ్రాయుడుకు ఘన నివాళి



విశాలాంధ్ర-రాయచోటి రూరల్: అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి రారాజు కీర్తిశేషులు స్వర్గీయ మాజీ రాజంపేట ఎంపీ, రాయచోటి మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకుడు సుగవాసి పాలకొండ్రాయుడు రాయచోటి ప్రజలకు రాజంపేట పార్లమెంట్‌తో పాటుగా రాయలసీమతో సహా రాష్ట్ర వ్యాప్తంగా అంకితమైన సేవా ప్రేరణ, ప్రజల సంక్షేమం కోసం కృషి చేసిన మహనుభావుడు సోమవారం దశదిన కర్మ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం జనసేనపార్టీ సీనియర్ నాయకులు రామ శ్రీనివాస్ ఈ సందర్భంగా సుగవాసి పాలకొండ్రాయుడు చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవదేవుని కోరుతూ ఆయన కుమారులు రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ సుగవాసి బాలసుబ్రహ్మణ్యం మరియు రాష్ట్ర కార్యనిర్వాహక కారదర్శి రాయచోటి నియోజకవర్గ ప్రజనాయకుడు ప్రసాద్ బాబుకు సానుభూతి తెలిపారు. తదనంతరం వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనో ధైర్యం, ఆత్మస్థైర్యం కలగచేయాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ రాజకీయ అనుభవజ్ఞులు ప్రజాప్రతినిధులు వివిధ మాధ్యమాల వారు కూటమి నేతలు తెలుగుదేశం జనసేన బీజేపీ శ్రేణులు జనసైనికులు పలువురు రాజకీయ నాయకులు ప్రముఖులు శ్రేయోభిలాషులు బంధుమిత్రులు భారీ ఎత్తున అభిమానులు వివిధ ప్రాంతాల నుండి ప్రజలు తండోపతండాలుగా అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

VASTU HOUSING FINANCE

వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

యూనిట్ 203 & 204, 2 వ అంతస్తు, "ఎ" వింగ్, నవభారత్ ఎస్టేట్, జకారియా బందర్ రోడ్, సేవ్రి (వెస్ట్), ముంబై 400015. మహారాష్ట్ర.

సిఐఎన్ నం. : యు65922ఎంహెచ్2005పిఎల్‌సి272501

స్వాధీనత ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్టు చట్టం -2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు-2002 నిబంధన 9తో చదివే సెక్షన్ 13(12) కింద అతనికి సంక్రమించిన అధికారాలను ఉపయోగించి వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ అధీకృత అధికారిగా ఈ దిగువ సంతకందారు ఈ కింద పేర్కొన్న రుణగ్రహీతలకు సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోగా సంబంధిత నోటీసులో పేర్కొన్న బకాయిలను తిరిగి చెల్లించవలసిందిగా ఈ కింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. రుణగ్రహీతలు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున పైన పేర్కొన్న చట్ట నిబంధనల్లో నిబంధనల 9తో చదివే సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ కింద వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు ఈ కింద వివరించిన షెడ్యూల్ ఆస్తిని స్వాధీనం చేసుకోవడమైనది. ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నెరపరాదని,ఈ ఆస్తితో ఏ ఒప్పందాలైనా ఈ కింద పేర్కొన్న మొత్తం బకాయి మరియు దానిపై వడ్డీ, వ్యయాలు మొదలైనవాటి కొరకు వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ బ్రాంచ్ చార్జికి లోబడి వుండునని ప్రత్యేకించి రుణగ్రహీత , హామీదారు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

వ. నం.	రుణగ్రహీత, సహ-రుణగ్రహీత పేరు మరియు లోన్ ఎక్కౌంట్ నం.	డిమాండ్ నోటీసు తేదీ మొత్తం బకాయి	ఆస్తి యొక్క వివరాలు	స్వాధీనత రకం & తేదీ
1	మేడా సురేష్, దరీష విజయలక్ష్మి LP0000000106254	20-జూన్-2024 13- జూన్-24 నాటికి రూ.1998041	డి.నం.8/58, వార్డ్ నెం-8, అమ్మవారిశాల స్ట్రీట్, వేంపల్లి, ఎస్.నం.419/1, మెయిన్ బజార్, వేంపల్లి గ్రామ పంచాయతీ, వేంపల్లి మండలం, వేంపల్లె, వైఎస్ఆర్ కడప జిల్లా, ఆంధ్రప్రదేశ్, 516329, ఆస్తి విస్తీర్ణం: 620 చదరపు అడుగులు. హద్దులు: ఉత్తరం: మేడా కృష్ణమూర్తి ప్రదీప్‌కుమార్ ఇల్లు, దక్షిణం: దారా రెడ్డయ్య ఇల్లు, తూర్పు: సందు దొడ్డి రాస్తా, పడమర: మెయిన్ బజార్ రాస్తా	భౌతిక స్వాధీనత స్వాధీనత తేదీ: 17-మే-2025

తేదీ: 20.05.2025
ప్రదేశము: కడప

అధీకృత అధికారి
వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

నిబంధనలు ఉల్లంఘిస్తున్న విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి: ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-కడప రూరల్: ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తున్న విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి నాయకులు డిమాండ్ చేశారు. నగరంలోని డీఈవో కార్యాలయంలో సోమవారం ఏడీని కలిసి వినతి పత్రం అందజేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చంద్ర మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వేసవి సెలవులు ప్రకటించి ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ వాటిని ఖాతరు చేయకుండా జిల్లా వ్యాప్తంగా కొన్ని విద్యాసంస్థలు 9వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు ముందస్తుగానే 10వ తరగతి తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులను ఒత్తిడికి గురి చేస్తున్నారన్నారు. అలాగే ముందస్తు అడ్మిషన్ల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులను పూర్తిస్థాయిలో దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. విద్యార్థుల మానసిక ఆరోగ్య పరిస్థితులను లెక్కచేయకుండా విద్యార్థులను స్వేచ్ఛకు దూరం చేస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి అరుణ్, నగర నాయకులు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

- ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండలం పరిధిలోనే మల్లేపల్లె గ్రామ సమీపంలో ఉన్న మల్లెపల్లె చెరువులో ఇటీవల వేసవి సెలవులను ఉద్దేశించి వారి బంధువులు చుట్టాల ఇంటికి వచ్చి సరదాగా స్నేహితులతో కలిసి మల్లెపల్లె చెరువుకు ఈతకు వెళ్లిన ఐదుగురు చిన్నారులు చెరువులో పడి మృత్యువాత వారి కుటుంబాలను, చరణ్, పార్థు, హర్ష, హర్ష, తరుణ్, దీక్షిత్, ఐదుగురు చిన్నాలు మృత్యువాత పడడం బాధాకంమని, మైదుకూరు శాసనసభ్యులు, పుట్టా సుధాకర్ యాదవ్ వారి కుటుంబాలను, పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ చిన్నారులు మృత్యువాత బాధాకరమైన అని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అనంతరం ఒక్కొక్క కుటుంబానికి లక్ష రూపాయలు చొప్పున నేషనల్ హైవే రోడ్ల పనుల దిలీప్ కంపెనీ మానవత్వం చాటి వారి కుటుంబాలకు ఆర్థిక సాయం లక్ష రూపాయలు చెక్కులను కంపెనీ మేనేజర్ అజయ్ కుమార్ వారితో కలిసి ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈతకు వెళ్లి ఐదుగురు చిన్నారులు మృత్యువాత పడడం బాధాకరమన్నారు. కుటుంబ సభ్యులు ఇంకా పిల్లల కళ్ళ ముందు ఆడుతా సరదాగా తిరిగే వాళ్ళని ఫ్రెండ్స్‌తో కలిసి సరదాగా స్నేహితులతో కలిసి మల్లెపల్లె చెరువుకు ఈతకు వెళ్లి ఐదుగురు చిన్నారులు చెరువులో పడి మృత్యువాత బాధాకరమైన అన్నారు. పిల్లల జ్ఞాపకాలతోనే తల్లిదండ్రులు మర్చిపోలేకున్నారని కళ్ళముందే చిన్నారులు మృత్యువాత పడడాన్ని ఊహించని షాక్ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, తెలుగుదేశం సీనియర్ నాయకులు ముడమాల పోలిరెడ్డి, యపురెడ్డి శ్రీనివాసులురెడ్డి, మిల్లు శీను, స్థానిక సర్పంచ్, చిలమాల లక్ష్మీదేవి, కానాల మల్లికార్జునరెడ్డి, యల్లటూరు సాంబ శివారెడ్డి, పూజ, శివ యాదవ్, చిలమల నారాయణ యాదవ్, తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, శీలం నరసింహులు గౌడ్ తెలుగుదేశం సీనియర్ సుధాకర్ యాదవ్, నాగయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రేపు జర్నలిస్టులకు ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-రాజంపేట: ఈనెల 21న రాజంపేటలోని వర్కింగ్ జర్నలిస్టులకు ఏరియా ఆసుపత్రిలో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాన్ని జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలని రాజంపేట ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు బచోటి భాస్కర్, ఉపాధ్యక్షులు శివయ్య నాయుడు తెలిపారు. సోమవారం రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహంలో వారు మాట్లాడుతూ ఉరుకుల-పరుగుల జీవితంలో జర్నలిస్టులు తీవ్ర ఒత్తిడికి లోనై అనారోగ్యం పాలవుతున్నారని, వారి యోగ క్షేమాల కోసం ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ నాగేశ్వరరాజు పర్యవేక్షణలో 21వ తేదీ బుధవారం ఉదయం 10:30 గంటలకు ఉచిత వైద్య శిబిరం ప్రారంభం అవుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ ఉపాధ్యక్షులు శివయ్య నాయుడు, ప్రధాన కార్యదర్శి మందా శివయ్య, కోశాధికారి సునీల్, పాత్రికేయులు నాగేంద్ర ప్రసాద్, నరసింహ, మధు, శ్రీహరి, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

జనసేన పార్టీని బలోపేతం చేయండి

విశాలాంధ్ర-పెద్దమండ్యం: జనసేన పార్టీ నాయకులు ములకలచెరువు జనసేన పార్టీ నూతన కార్యాలయం నందు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ ఐడి కార్డులు మరియు కిట్లును పెద్దమండ్యం మండలం నుంచి సుమారు 250 పైగా చేయగా ఆ ఐడి కార్డులు జనసేన పార్టీ ఇంచార్జ్ పోతుల సాయినాథ్ గారు చేతులు మీదుగా పెద్దమండ్యం జనసేన పార్టీ నాయకులు చెన్నూరి ధనాంజనేయ నాగురి అశ్రఫ్ గోరంట్ల ప్రకాష్ రెడ్డికి అందించటం జరిగింది. ఈ సందర్భంగా నియోజవర్గ ఇన్చార్జి పోతలు సాయినాథ్ మాట్లాడుతూ రాబోవు కాలంలో జనసేన పార్టీనీ తంబళ్లపల్లి నియోజకవర్గంలో బలోపేతం చేయాలని ముఖ్య నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

ఆశాలకు లెప్రసీ అలవెన్స్ ఇవ్వాలి: మరియమ్మ

విశాలాంధ్ర-కడప రూరల్: జిల్లాలో ఆశా కార్యకర్తలకు ఇవ్వవలసిన లెప్రసీ మొత్తాన్ని తక్షణం ఇవ్వాలని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మరియమ్మ, జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ బి.శాంతమ్మలు డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా లెప్రసీ సర్వే చేసిన ఆశా కార్యకర్తలకు సంవత్సరానికి రెండు సర్వేల ప్రకారం ఇవ్వవలసిన అలవెన్స్ మొత్తాన్ని ఇంతవరకు ఇవ్వకపోవడం చాలా దారుణమని అన్నారు. గత మాసంలో రెండు సంవత్సరాలకు లెప్రసీ అలవెన్స్ మొత్తం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు ఆశాలకు ఇమ్మని ప్రభుత్వం ఇచ్చినప్పటికీ ఆ మొత్తాన్ని ఆశా కార్యకర్తలకు ఇవ్వకుండా వెనక్కి పంపామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తెలియజేయడం ఆశా కార్యకర్తల పట్ల చాలా నిర్లక్ష్యంగా ఉన్నారనే దానికి నిదర్శనమని అన్నారు. లెప్రసీ అధికారులు లెప్రసీ మొత్తం ఇవ్వడంపై ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. అహర్నిశలు పనిచేస్తున్న ఆశా కార్యకర్తలకు వచ్చే చాలీచాలని అరకొర వేతనాలతో ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం నుండి వచ్చిన అలవెన్స్‌లు కూడా ఇవ్వకుండా తిరిగి ప్రభుత్వానికి తిప్పి పంపించటం అత్యంత హేయమైన చర్య అని అన్నారు. తక్షణం లెప్రసీ అలవెన్స్ మొత్తాన్ని విడుదల చేయకపోతే జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనకు శ్రీకారం చుడతామని తెలియజేశారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా కోశాధికారి సి.అమ్ములు నగర అధ్యక్షురాలు ఏఎల్ నరసమ్మ పాల్గొన్నారు.

ఇంటికొకరు రక్త దాతగా మారాలి

- నేషనల్ బ్లడ్ ప్రమోటర్ డాక్టర్ మైనుద్దీన్

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: అందరూ పిల్లల్ని కంటారు తమ సంతానంలో ఒకరైన రక్తదాతగా మారితే, పట్టణానికి అంకితమైతేనే అది గొప్ప కుటుంబం సార్థక వంశం! అవుతుందని హెల్పింగ్ హ్యాండ్ బ్లడ్ ఆర్గనైజేషన్, నేషనల్ బ్లడ్ ప్రమోటర్ డాక్టర్ మైనుద్దీన్అన్నారు.ప్రాణాపాయ స్థితిలో వున్న వారికి స్వచ్ఛందంగా రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని ఆయన యువతకు పిలుపునిచ్చారు. రాయచోటి పట్టణానికి చెందిన యువత ఆధ్వర్యంలో స్థానిక దీపా బ్లడ్ బ్యాంక్ లో నిర్వహించిన రక్తదానం కార్యక్రమాన్ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్త కొరత లేని సమాజం నిర్మించాలి. ఎప్పుడైనా, ఎవ్వరికైన రక్తం అవసరమైతే ముందుగా వారి కుంటుంబసభ్యులు రక్తదానం చేయ్యడానికి ముందకు రావాలి లేని పక్షంలో సంఘసేవకులను సంస్థ ప్రతినిధులను సంప్రదించాలన్నారు. అనంతరం రక్తం నిల్వలు తదితర అంశాలపై దీప బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులను అడిగి తెలుసుకొన్నారు. ఎంతో మందికి సరైన సమయాలలో రక్తం దొరకక అవస్థలు పడుతూ ప్రాణాలు కోల్పోవాల్సిన దుస్థితి ఉందన్నారు. ఇటువంటి సందర్భంలో ఎంతో మంది యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడంచాలాహర్షణీయమన్నారు. అదే విధంగా బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేసి రక్తాన్ని నిల్వ ఉంచి అవసరము న్నవారికి, రక్తం అందజేస్తున్న బ్లడ్ బ్యాంక్ వారికిఆయన అభినందించారు. ఈకార్యక్ర మంలో షాబుద్దీన్, మహమ్మద్, షేక్ అజాస్, అమీర్, నవాజ్, అబూజర్, రక్త నిధి సిబ్బంది పాల్గొన్నారు.

జనసేన సభ్యత్వం.. కార్యకర్తల భవితకు బంగారం

విశాలాంధ్ర-జమ్మలమడుగు: జనసేన క్రియాశీలక సభ్యత్వం పార్టీ కార్యకర్తల భవితకు బంగారం అని జనసేన నియోజకవర్గ, రాయలసీమ జోన్ -1 డాక్టర్ సెల్ కమిటీ సభ్యులు నల్లంశెట్టి నాగార్జున పేర్కొన్నారు. సోమవారం జనసైనికులకు జనసేన పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ ప్రత్యేక సందేశాన్ని లెటర్ ను అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగార్జున మాట్లాడుతూ మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం నుండి వచ్చిన ప్రతినిధులు లెటర్‌ను అందించడం జరిగిందన్నారు. 26మంది క్రియాశీల వాలంటరీ నల్లంశెట్టి నాగార్జున, నియోజకవర్గ ఐటీ కోఆర్డినేటర్ దిలీప్ రాజు, జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ మెంబర్ ఎల్.పవన్ కుమార్ మాట్లాడుతూ సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకు జనసేన కిట్టు అందించి ప్రయోజనాలు వివరించాలని సూచించారు. ఈ సందర్భంగా అగ్గి వీర మురళి నాయక్ ఆత్మకు శాంతి కలగాలని మౌన నివాళి పాటించారు. అనంతరం జనసేన సభ్యత్వాలు 600 చేసిన నల్లంశెట్టి నాగార్జునకు జనసేన సెంట్రల్ పార్టీ కార్యాలయం నుండి వచ్చిన వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు గురు కుమార్, కాటం రాయుడు, ఉదయ్, పుల్లయ్య, గురు శేఖర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, నరసింహారెడ్డి, ప్రతాప్ రెడ్డి, ఆది నరసింహులు, సాయి,కిరణ్, వినయ్,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

స.హ చట్టం-2005ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-బద్వేలు: బద్వేలు పట్టణంలోని మడకలవారి పల్లె సచివాలయంలో రాష్ట్ర సమాచార కమిషనర్ ఆదేశాల ప్రకారం సోమవారం బద్వేలు మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం-2005 గురించి ప్రజలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో కడప జిల్లా సమాచార హక్కు చట్టం-2005 రక్షణవేదిక జిల్లా ఉపాధ్యక్షులు బద్వేలు గురుమూర్తి మాట్లాడుతూ పాలనలో పారదర్శకత, జవాబుదారితనం పెంచి అవినీతి రహిత పాలనను ప్రజలకు అందించుటకు భారత పార్లమెంట్‌లో జూన్ 15, 2005లో ఈ చట్టాన్ని ఆమోదించి అక్టోబర్ 12,2005 నుండి అమలుచేయడమైనదని, ఈ చట్టం ద్వార ప్రజలు వారికి అవసరమైన సమాచారాన్ని చట్టం లోని సెక్షన్ 6(1) ప్రకారం ఒక్క అర్జీ ద్వార ఇంటివద్దనుండే 30 రోజుల లోపల అడిగిన సమాచారం పొందవచ్చని, ఆర్.టి.ఐ చట్టం ప్రజల చేతిలో వజ్రాయుధం లాంటిదని, సమాచారం కొరకు ప్రభుత్వ కార్యాలయాలలోని అధికారుల చుట్టూ తిరగనవసరం లేదని, దరఖాస్తు చేయుట,అప్పీలు చేయుట తదితర చట్టం లోని సెక్షన్లను గురించి వివరించి చెప్పారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం-2005 బోర్డులు పెట్టాలని, అతిముఖ్యమైన సెక్షన్ 4(1)బి లోని 17 అంశాలతో కూడిన సమాచారాన్ని రిజిష్టర్ రూపంలో ప్రజలకు అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచనలు చేశారు. అనంతరం ప్రింట్ చేయించిన దరఖాస్తు ఫారాలను, అప్పీలు ఫారాలను గురించి సమాచారంతో కూడిన రక్షణ వేదిక ప్రచురణ చేయించిన కరపత్రాలను హాజరైన ప్రజలకు సచివాలయ సిబ్బందికి పంపిణీ చేశారు.

రోడ్డు ప్రమాదంలో ఎంటెక్ విద్యార్థి మృతి



విశాలాంధ్ర-సుండుపల్లె: రోడ్డు ప్రమాదంలో రాయవరంకు చెందిన షేక్ సలావుద్దీన్ కుమా రుడు షేక్. మహమ్మద్ (27) సోమవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. పోలీసు లు సమాచారం మేరకు రాజంపేట నుండి ద్విచక్ర వాహనంలో షేక్ మొహమ్మద్ మరో యువకుడు వస్తుండగా సుండుపల్లి వైపు నుండి వెళ్తున్న టాటా కంపెనీకి చెందిన ఇంట్రా పికప్ లగేజీ వాహనం ఏపీ 40 ఎహెచ్ 6904 వాహనం సుండుపల్లి మండలంలోని మడితాడు గ్రామపంచాయతీ కృష్ణారెడ్డి చెరువు వద్ద ఢీకొనడంతో అక్కడికక్కడే స్కూటరిస్టు మృతి చెందినట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. ఎస్సై శ్రీనివాసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలను సేకరించారు.మృతి చెందిన యువకుడు ఎంటెక్ చదువుతున్నట్లు సమాచారం. కేసు విచారిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ప్రభుత్వ పథకాలు, సేవల ప్రజాస్పందనలపై మరింత దృష్టి సారిస్తాం

- జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: స్టేట్ ప్రాజెక్ట్ మానిటరింగ్ గ్రూప్,యోగాంధ్ర -2025 క్యాంపెయిన్, ప్రభుత్వ పథకాలు సేవల ప్రజా స్పందనలు వంటి వివిధ అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి విజయానంద్ వీసీ ద్వారా సమీక్షించారు. వైయస్సార్ కడప జిల్లా, మే 19: ప్రభుత్వ పథకాలు,సేవల ప్రజాస్పంద నలపై మరింత దృష్టి సారిస్తామని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం రాష్ట్ర సచివాలయం నుండి స్టేట్ ప్రాజెక్ట్ మానిటరింగ్ గ్రూప్, యోగాంధ్ర - 2025 క్యాంపెయిన్, ప్రభుత్వ పథకాలు, సేవలపై ప్రజా స్పందనలు,జిల్లా సబ్ ఆర్డినేట్ కోర్టులలో టాయిలెట్స్ కాంప్లెక్స్ వంటి వివిధ అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించి తగు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి.. జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి తోపాటు.. జేసీ అదితిసింగ్,డి ఆర్ వో విశ్వేశ్వర నాయుడు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి విజయానంద్ మాట్లాడుతూ స్టేట్ ప్రాజెక్ట్ మానిటరింగ్ గ్రూప్ కింద అమలు చేస్తున్న ప్రాజెక్ట్స్ లలో ఆయా జిల్లాలకు సంబంధించిన సమస్యలను పెండింగ్ లేకుండా పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్టులకు సంబంధించి ప్రతి 15 రోజులకు ఒకసారి రివ్యూ చేయడం జరుగుతుందన్నారు..ఆయా జిల్లాలకు సంబంధించి ప్రాజెక్టు పనులలో ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా కలెక్టర్లు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. వచ్చే నెల జూన్ 21వ తేదీన జరగబోయే యోగాంధ్ర 2025 క్యాంపెయిన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్లు యోగ ప్రోటోకాల్స్ పాటించి విజయవంతం చేయాలన్నారు.దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వైజాగ్ లో జరిగే యోగా దినోత్సవంలో పాల్గొంటారని తెలిపారు. జిల్లా, మండల్, విలేజ్ స్థాయిలో యోగ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. యోగా ప్రమోషన్ అండ్ అవేర్నెస్ యాక్టివిటిస్ లో భాగంగా ఈ నెల 21 మే అన్ని జిల్లాల్లో కర్టెన్ రైజన్ కార్యక్రమం నిర్వహించి జిల్లాల్లో ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ యోగా పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్లకు సూచించారు. ప్రతి మండలంలో యోగా రిజిస్ట్రేషన్స్, మాస్టర్ ట్రైనర్లను, అనువైన ప్రాంతాలను గుర్తించించాలన్నారు. మండల స్థాయిలో యోగపై ర్యాలీలు,రంగోలి, కాంపిటీషన్స్ నిర్వహించాలన్నారు.జిల్లా కలెక్టర్ లు యోగాంధ్రపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లా సబార్డినేట్ కోర్టులలో దెబ్బతిన్న మరియు కొత్త టాయిలెట్స్ కాంప్లెక్సలను పూర్తి చేయాలన్నారు.ప్రభుత్వ పథకాలు సేవలపై వచ్చే ప్రజా స్పందనలపై తేలికగా తీసుకోకుండా జిల్లా కలెక్టర్లు సమీక్ష చేసి నిరంతరం మానిటరింగ్ చేయాలన్నారు. సీఎస్ విసిలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని పెద్దముడియం మండల సోలార్ ప్రాజెక్టుకు సంబంధించి రెవెన్యూ భూముల సమస్యలను పరిష్కరిస్తామని సీఎస్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో సీపీవో హాజరతయ్య, ఆర్ అండ్ బి ఎస్ ఈ చంద్రశేఖర్,జిల్లా పర్యాటక అధికారి సురేష్, తదితర అధికారులు పాల్గొన్నారు.

కౌన్సిల్‌పై నింద వేసి జీతాలు ఇవ్వకపోవడం సరికాదు

- అడిషనల్ కమిషనర్‌కు కార్పొరేటర్ల వినతి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప నగరపాలక సంస్థ కౌన్సిల్ ఆమోదం లేకపోవడం వల్లే మున్సిపల్ కార్మికులకు జీతాలు ఆలస్యం అవుతున్నాయని అధికారులు చెప్పడం సరికాదని వైఎస్సార్సీపీ కార్పొరేటర్లు, డివిజన్ ఇన్చార్జులు అన్నారు. సోమవారం వారు అడిషనల్ కమిషనర్ రాకేష్ చంద్రకు వినతి పత్రం సమర్పించారు. ఈ ఏడాది ఏప్రిల్ ఒకటో తేది నుంచి బడ్జెట్ ఆమోదం లేకపోయినా కోట్ల రూపాయల పనులకు టెండర్లు పిలుస్తున్న నగరపాలక అధికారులు... మున్సిపల్ కార్మికుల జీతాల దగ్గరకు వచ్చేసరికి బడ్జెట్ ఆమోదించలేదని కౌన్సిల్పై నెపం వేస్తున్నారన్నారు. అభివృద్ధి పనులకు ఎలాగైతే బడ్జెట్ ఆమోదం లేకుండా టెండర్లు పిలుస్తున్నారో... కార్మికుల జీతాలు కూడా పెండింగ్ లేకుండా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కె బాబు, డివిజన్ ఇన్చార్జులు బసవరాజు, ఐస్క్రీం రవి, కిరణ్, ఎన్. ప్రసాదొడ్డి, రెడ్డిప్రసాద్, సీహెచ్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

మహానాడు వసతులు ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించిన మంత్రి కుమారుడు

విశాలాంధ్ర-రామాపురం: ఈనెల 27 28 29 తేదీలలో కడపలో జరిగే తెలుగుదేశం పార్టీ మహానాడుకు హాజరయ్యే నాయకులు కార్యకర్తలకు మార్గమధ్యంలో భోజన వసతులు ఏర్పాటు చేయడానికి స్థలాన్ని రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కుమారుడు నిశ్చల్ నాగిరెడ్డి మండలంలో40 జాతీయ రహదారినలోని గువ్వలచెరువు పరిసర ప్రాంతాలలో సోమవారం స్థలాన్ని పరిశీలించారు మహానాడు కు రాయచోటి నియోజకవర్గం అన్నమయ్య చిత్తూరు జిల్లాల నుండి కర్ణాటక తమిళనాడు రాష్ట్రాలలోని తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులకు భోజన వసతులు వాహనాల పార్కింగ్ కోసం స్థలాన్ని మండల పరిధిలోని40వ జాతీయ రహదారి లోని గువ్వల చెరువు పరిసరాల్లో స్థలాన్ని పరిశీలించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు జిల్లాల నుండి లక్షలాది మంది నాయకులు కార్యకర్తలకు భోజనం వసతులకు వాహనాల పార్కింగ్ చేయడానికి ఇబ్బంది లేకుండా ఉండాలని అన్నారు అందుకు అనుకూలంగా ఉండే ప్రాంతాన్ని పరిశీలించడం జరిగింది అందుకు కావలసిన పనులను ప్రారంభించాలని ఆయన పార్టీ శ్రేణులను కోరారు ఆయన వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలపై అవగాహన

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్: మైదుకూరు డీఎస్పీ రాజేంద్ర ప్రసాద్ పోరుమామిళ్ల లోని మైదుకూరు రోడ్డులోని వసుంధర కల్యాణ మండపం వద్ద రోడ్డు ప్రమాదాల నివారణకు ఒక అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది. అతి వేగంతో వాహనాలు తోలరాదని, ఓవర్ లోడ్ తో వెళ్ళరాదని, మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని, హెల్మెట్ ఖచ్చితంగా ధరించాలని తెలపడం జరిగింది. కార్యక్రమంలో పోరుమామిళ్ల సీఐ శ్రీనివాసులు, పోరుమామిళ్ల ఎస్ఐ ఆర్వి కొండా రెడ్డిలు పాల్గొన్నారు.

ఎస్సైకు ఘన సన్మానం

విశాలాంధ్ర-వీరబల్లి: బదిలీపై రాయచోటికి వెళ్తున్న ఎస్సై మోహన్ నాయక్ ను సోమవారం స్థానిక విఆర్డియెస్ సంస్థ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా విఆర్డియెస్ సురేంద్రారెడ్డి మాట్లాడుతు మోహన్ నాయక్ వీరబల్లి మండలంలో ఎస్సైగా బాధ్యతలు చేపట్టినపుడు నుంచి శాంతి భద్రతల పరిరక్షణలో ఎనలేని సేవలు అందించారన్నారు. అన్ని వర్గాల ప్రజలతో మమేకమై ఫ్రెండ్లీ పోలిసింగ్ కు నిర్వచనం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫైబర్ నెట్ మస్తాన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్పీని సత్కరించిన మానిటరింగ్ కమిటీ సభ్యులు



విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ను సోమవారం జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు శ్రీనివాసులు రామకృష్ణ లు మర్యాద పూర్వకంగా కలిసి దృశ్యాలవతో సన్మానించి పుష్పగుచ్చం అందజేశారు అనంతరం జిల్లాలో జరుగుతున్న పరిణామాలపై అందులో ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో విచారణ వేగవంతం చేసి అలసత్వం లేకుండా అట్రాసిటీ కేసుల్లో నిర్ణీత కాల వ్యవధిలో ఛార్జ్ సీట్ దాఖలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని బాధితులకు సత్వర న్యాయం చేయాలని కోరారు ఎస్పీ విద్యాసాగర్ నాయుడు సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.

ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయండి: కలెక్టర్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: ఈ నెల 26 నుండి 29వ తేదీ వరకు జిల్లాలో పర్యటించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. సోమవారం రాత్రి కలెక్టరేట్ పిజిఆర్ఎస్ హాలులో రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లపై.. జేసీ అదితిసింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, నగర కమీషనర్ మనోజ్ రెడ్డి లతో కలిసి జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ నెల 26వ తేదీ నుండి 29వ తేదీ వరకు జిల్లాలో పర్యటిస్తారన్నారు.ముఖ్యమంత్రికి అన్ని రకాల భద్రతా ఏర్పాట్లు సంబందిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను విజయవంతం చేయడానికి జిల్లా అధికారులకు వివిధ బాధ్యతలను అప్పగించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రణాళికా బద్ధంగా గట్టి ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనలో భాగంగా విధులు కేటాయించిన అధికారులందరూ.. ప్రోటోకాల్ నిబంధనలను తూచా తప్పక పాటించాలన్నారు. ప్రధానంగా రాష్ట్ర మంత్రులతో పాటు హాజరయ్యే వివిధ హోదాల్లోని ప్రజాప్రతినిధులకు ప్రొటోకాల్ మేరకు అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలన్నారు. ముఖ్యమంత్రి పాల్గొనే ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా వుండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. భద్రత లో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తుగా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రధానంగా విద్యుత్, రహదారులు, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుధ్యం, ఏర్పాట్లతో పాటు పోలీసు, ఫైర్, ఏమర్జెన్సీ మెడికల్ సర్వీసెస్ ను కూడా అందుబాటులో ఉంచేలా చర్యలు చేపట్టాలన్నారు.ముఖ్యమంత్రి పర్యటన ప్రాంతాల్లో హెల్త్ క్యాంపులు, హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు. ఈ మేరకు విధులు కేటాయించిన అధికారులందరూ అప్రమత్తంగా ఉంటూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు ప్రణాళిక బద్ధంగా ఏర్పాట్లను పూర్తిచేసి విజయవంతం చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ నెల 25వ తేదీ నాటికి ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పనులన్నింటినీ పూర్తి చేసి.. సాంకేతిక మెటీరియల్ అన్నింటినీ ఒకసారి రీచెక్ చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో.. డీపీవో రాజ్యలక్ష్మి, జెడ్పి సీఈవో ఓబులమ్మ, డిఎంహెచ్ఓ డా.నాగరాజు, పోలీసు, ఫైర్ ఆఫీసర్ ధర్మా రావ్, విద్యుత్, ఆర్ అండ్ బి, పీఆర్ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ర్యాంకులను సాధించడం జిల్లాకు గర్వకారణం

విశాలాంధ్ర-రాయచోటి: వెనుకబడిన తరగతుల సంక్షేమ హాస్టళ్లలో ఉండి చదువుకొని ఉత్తమ ర్యాంకులను సాధించడం జిల్లాకు గర్వకారణమని, ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులు భావితరాలకు మార్గదర్శకులని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని తన చాంబర్లో అన్నమయ్య జిల్లాలో వివిధ బిసి హాస్టళ్లలో ఉండి పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ చదువుకొని ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలను మరియు నగదు బహుమతిని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అందజేశారు. పీలేరు బీసీ హాస్టళ్లలో ఉండి ఇంటర్మీడియట్ చదువుకుని రాష్ట్రవ్యాప్తంగా రెండో ర్యాంకు మరియు జిల్లా వ్యాప్తంగా మొదటి ర్యాంకు సాధించిన సి. చిలకమ్మ, వాయల్పాడు లోని బీసీ హాస్టల్ లో పదవ తరగతి చదువుకుని రాష్ట్రవ్యాప్తంగా ఏడో ర్యాంకు మరియు జిల్లా వ్యాప్తంగా మొదటి ర్యాంకు సాధించిన పునీత, దేవలంపల్లి డిఎన్టి బాయ్స్ హాస్టల్లో చదువుకుని రాష్ట్రవ్యాప్తంగా ఏడో ర్యాంకు మరియు జిల్లా వ్యాప్తంగా మొదటి ర్యాంకు సాధించిన కిషోర్ బాబులకు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభినందనలు తెలియజేసి జ్ఞాపికలను, నగదు బహుమతిని అందించారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి సురేష్ కుమార్, ఆ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పక్కన గుంతలో పడి వ్యక్తి మృతి

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండలంలోని పరిధిలో ఉన్న మల్లెపల్లె సమీపంలో నేషనల్ గ్రీన్ హైవే రోడ్డు పనులు జరుగుతుండడంతో రోడ్డు పక్కనే గుంత అక్కడనే పనిచేస్తున్న తాపీ మేస్త్రి పని కోసం పశ్చిమబెంగాలి జిల్లాకు చెందిన వాసి జీవనోపాధి కోసం పని చేసుకుంటూ ఆదివారం రాత్రి కూరగాయల కొరకు మల్లేపల్లి కూరగాయలు తీసుకొని తిరిగి వెళుతుండగా ఆదివారం రాత్రికురిసిన వర్షాలకు వ్యక్తి హెచ్ పి సి ఎల్ పైపులైనుకు తీసిన గుంతలో పడి హబుల్ మాజీ 44 సం గుంతల పడడంతో వారి పనిచేస్తున్న మరొకరు గుర్తించి వారిని అప్పటికే వ్యక్తికి తలకు కన్నుకుతీవ్ర గాయాలు కావడంతో 108 వాహనం ద్వారా పొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడంతో చికిత్స పొందుతూ మృతి చెందినట్లుగా,బిమఠం పోలీసులు సమాచారం తెలిపారు వివరాలు మేరకు ఇతను పశ్చిమబెంగాలి జిల్లాకు చెందిన వ్యక్తిగా జీవన ఉపాధి కొరకు తాపీ మేస్త్రి పని కోసం నేషనల్ గ్రీన్ హైవే రోడ్డు పనులు వచ్చాడని వారితోపాటు వారి తమ్ముడికి కూడా ఇక్కడే పని చేస్తూ ఉండేవాడని మృతి చెందిన వ్యక్తి ముగ్గురు పిల్లలు ఉన్నారన్నారు తెలిపారు. ఈ మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టం తరలింపు కేసు నమోదు విచారణ చేపట్టుతున్నట్లుగా పోలీసులు తెలిపారు.

మిట్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు డాక్టరేట్

విశాలాంధ్ర-మదనపల్లె:: అంగళ్ళు లోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగములో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న ఈరపనేని గాయత్రి కి తమిళనాడులోని వేలూరు ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ, వేలూరు యూనివర్సిటీ లోని కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ అండ్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ విభాగము నుంచి పీహెచ్‌డీ పట్టా లభించింది అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. డిజైన్ అండ్ డెవలప్మెంట్ అఫ్ స్కిన్ క్యాన్సర్ క్లాసిఫికేషన్ ఫ్రేంవర్క్ యూసింగ్ బయో ఇన్ స్పైయిర్డ్ మెథడ్స్ అండ్ డీప్ లెర్నింగ్ మోడల్స్ పై అక్కడే పనిచేస్తున్న ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.ఎల్ ఆర్తి పర్యవేక్షణలో చేసిన పరిశోధనను గాను డాక్టరేట్ ను అందించినట్లు ఆయన అన్నారు. ఈ.గాయత్రి ను కరెస్పాండంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ శ్రీదేవి తదితరులు అభినందనలు తెలియజేసారు.

మినీ మహానాడును జయప్రదం చేయండి

మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా

విశాలాంధ్ర-మదనపల్లె: ఈనెల 22వ తేదీ జరగబోవు మినీ మహానాడును జయప్రదం చేయాలని మదనపల్లి శాసనసభ్యులు సీఎం షాజహాన్ బాషా తెలిపారు. స్థానిక మదనపల్లి పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 27 28 29 కడపలో జరగబోయే మహానాడు కార్యక్రమానికి సంబంధించి ఈ నెల 22వ తేదీ మదనపల్లి ప్రజా వేదికలో నిర్వహించడం జరుగుతుంది ఉదయం 11 గంటలకు ఈ కార్యక్రమానికి నాయకులు కార్యకర్తలు బూత్ కమిటీ సభ్యులు పాల్గొని మినీ మహానాడు జయప్రదం చేసేందుకు కృషి చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వచ్చే ఏడాది ఏపీ నుంచే హాజ్ యాత్ర

విశాలాంధ్ర-పులివెందుల: వచ్చే ఏడాది ఆంధ్రప్రదేశ్ నుంచే హాజ్‌యాత్ర ప్రారంభమవుతుందని హాజ్‌కమిటీ డైరెక్టరు మహబూబ్‌బాషా తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఆదివారం విజయవాడలో బయలుదేరిన హాజ్ యాత్రికులు సోమవారం వేకువ జామున హైదరాబాద్ చేరుకున్నారన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు హాజ్‌కమిటీ చైర్మన్ హస్సన్, అలాగే యాత్రికులు బసచేయడం కోసం ఒక ప్రైవేటు షాహ్ పంక్షన్‌ప్లాజా ఏర్పాటు చేశారన్నారు. మైనార్టీ మినిస్టర్ ఎమ్‌డి ఫరూక్, ప్రభుత్వ సలహాదారు షరీఫ్‌లు ముఖ్య అతిధులుగా హాజరయ్యారని తెలిపారు. హజ్ యాత్రకు వెళ్లే హాజీలకు భోజన వసతితో పాటు ప్రయాణంలో ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండేలా అన్ని సౌకర్యాలు సమాకూర్చి వారికి మార్గమధ్యంలో అల్పాహారం పార్సెల్ ఏర్పాటు చేసినట్లు మహబూబ్‌బాషా తెలిపారు. ఈ సందర్భంగా హజ్ చెర్మెన్ హస్సన్ భాషా, మన్సూర్ అలీ ఖాన్, మిర్జా అభిద్ హుస్సేన్ కలిసి నాయకులతో చర్చించామన్నారు. వచ్చే ఏడాది తప్పకుండా కడప, విజయవాడలో హజ్ ఓపెన్ చేపించి మన ఏపీ నుండే ముస్లిం సోదరలును హజ్ యాత్రలకు పంపే విధంగా చూడాలని కోరామన్నారు. ఇందుకు స్పందిస్తూ తప్పకుండా ముఖ్యమంత్రిలో మాట్లాడి వచ్చే ఏడాది ఏపీ నుండే హజ్ కు వెళ్లే హాజీలకు హజ్ యాత్రలు ప్రారంభిస్తామని అని మీడియా సమక్షంలో చెప్పడం జరిగిందన్నారు. ముస్లిం సోదరుల ఆకాంక్ష తప్పకుండా నెరవేరుతుందని బాషా ఆశాభావం వ్యక్తంచేశారు.

అభివృద్ధి ఆంధ్రప్రదేశ్ లక్ష్యం :షాజహాన్ భాష

విశాలాంధ్ర-రామసముద్రం: అభివృద్ధి ఆంధ్ర ప్రదేశ్ కూటమి ప్రభుత్వ లక్ష్యమని మదనపల్లి ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ భాష పేర్కొన్నాడు సోమవారం ఆయన రామసముద్రం మండలంలో వివిధ కార్యక్రమాలలో పాల్గొన్నారు పర్యటనలో భాగంగా నరసాపురం కి చెందిన పూజారి ఈశ్వరప్పకు 50000 వేలు ఎర్రబోయినపల్లి కి చెందిన కోనంగిమునెప్పకు 60000 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులుఅందించారు, అనంతరం ఆర్యవైశ్య కమ్యూనిటీ భవనానికి భూమి పూజ చేశారు, శ్రీ లక్ష్మీ జనార్ధన స్వామి ఆలయం దగ్గర త్రాగునీటి శుద్ధి మోటార్ ను ఆన్ చేసి రామ సుందరం ప్రజలకు మినరల్ వాటర్ సౌకర్యం కల్పించారు. ఎంపీడీవో ఆఫీస్ ప్రక్కన తెలుగుదేశం . స్థానిక పశువైద్యశాలలో సబ్సిడీపై రైతులకు పశుదాన అందించారు . ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గౌని వారి విజయకుమార్ గౌడ్ ఈ వొ ఆర్ డి గఫూర్, ఆర్ఐ వసీం అహ్మద్, వీఆర్వో జగదీష్, అబ్బు కృష్ణంరాజు, గబ్బురి సుదర్శన్ బాబు మాజీ సర్పంచ్ బందిలి శివ, రెడ్డివారి ప్రదీప్ రెడ్డి స్థానికం రాజేష్ స, రూపేష్ రెడ్డి ఆర్యవైశ్య సంఘం యూత్ అధ్యక్షుడు గబ్బూరి జయ కుమార్ నరసింహులు శెట్టి మెడికల్ స్టోర్ చిన్ని మధు దినేష్ కోలాహరినాథ్ వాల్మీకి వీధి రమణ, మిట్టపల్లి నాగరాజు, గుండ్లపల్లి శివారెడ్డి, గొల్లపల్లి అమరప్ప, మాజీ జెడ్పిటిసి శివశంకర్ , రాజశ్రీ మెడికల్స్ పెద్దిరెడ్డి,సర్పంచ్ ఇంజిన్ వెంకటరమణ, మాజీ సర్పంచ్లు వెంకటప్ప, వెంకటరమణ ,రెడ్డప్ప నాయుడు, రంగాని వెంకటేష్, టేకుపల్లి వెంకటరమణ, రామ్మూర్తి పూలకుంట్లపల్లి నాగరాజ, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, కదిరప్ప తెలుగుదేశం పార్టీ ఉమ్మడి కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

దేశ చరిత్ర హననం... ప్రధాని మోడీ దేశద్రోహం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కేంద్ర ప్రభుత్వం మరోసారి తాజాగా సెంట్రల్ స్టడీస్‌కు సంబంధించిన ఏడో తరగతి సోషల్ సైన్సెస్ సబ్జెక్టులో మొఘల్ చక్రవర్తుల చరిత్ర, ఢిల్లీ సుల్తానుల చరిత్రను పూర్తిగా తొలగించడంతో ప్రధాని నరేంద్ర మోడీ దేశద్రోహానికి పాల్పడ్డారని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ ధ్వజమెత్తారు. కడప కలెక్టరేట్లో సోమవారం ఆయన కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మయాన రహమతుల్లా ఖాన్, మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమాల్ బాషాతో కలిసి జిల్లా కలెక్టర్‌కు దీనిపై వినతి పత్రం సమర్పించారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం కేవలం ముస్లిం మైనార్టీల పట్ల మతవిద్వేషంతో ఎంతో ప్రాశస్త్యం కలిగిన మొగలుల చరిత్ర, ఢిల్లీ సుల్తానుల చరిత్రను తొలగించడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. వెంటనే తొలగించిన సదరు దేశ చరిత్రను తిరిగి చేర్చాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఉద్యమాలు చేస్తుందని హెచ్చరించారు.

పాలకొండ్రాయుడు సేవలు మరువలేనివి

విశాలాంధ్ర-రాయచోటి రూరల్ : దివంగత టిడిపి నేత సుగవాసి పాలకొండ్రాయుడు గతంలో రాయచోటి నియోజకవర్గానికి చేసిన సేవలు మరువలేనివని రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తనయుడు టిడిపి యువ నాయకుడు నిచ్చల్ నాగిరెడ్డి అన్నారు. సోమవారం పాలకొండ్రాయుడు దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న యువ నాయకుడు నిచ్చల్ నాగిరెడ్డి మాట్లాడుతూ దివంగత మాజీ ఎమ్మెల్యే, ఎంపీ సుగవాసి పాలకొండ్రాయుడు రాయచోటి నియోజకవర్గంకి చేసిన సేవలు మరువలేని సుగవాసి పాలకొండ్రాయుడు ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ఆత్మస్థైర్యాన్ని అందించాలని ఆభవంతున్ని ప్రార్థిస్తున్నానన్నారు. ఈ సందర్భంగా సుగవాసి పెద్దాయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని రాయుడు రెండవ కుమారుడు సుగవాసి ప్రసాద్ బాబు తో పాటు పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సభ్యత్వాలు చేర్పించిన వారి కృషి మరవలేము

మార్కెట్ కమిటీ చైర్మెన్ పగడాల వరలక్ష్మి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : జనసేన పార్టీలో అత్యధిక క్రియాశీలక సభ్యత్వాలు చేర్పించిన జనసైనికుల కృషి మరవలేమని జనసేనపార్టీ మహిళా నాయకురాలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ పగడాల వరలక్ష్మి కొనియాడారు. సోమవారం పాత్రికే యులతో మాట్లాడుతూ పేద, బడుగు,బలహీన వర్గాల అబివృద్ధి కోసం జనసేన పార్టీ వ్యవస్థాపకులు, రాష్ట్ర అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ అధ్వర్యంలో జనసేనపార్టీ ఆవిర్భవించిందన్నారు. జనసేనపార్టీ కార్యకర్తలు, నాయకులు, మహిళలు అందరం కలిసికట్టుగా పనిచేసి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, జోగినేని మణి తదితరులు చెప్పినట్టు క్రియాశీలక సభ్యత్వాలు పెంచి పార్టీని బలోపేతం చేద్దామని పిలుపునిచ్చారు. నాగేంద్ర చెప్పినట్టు ప్రతి గ్రామ పంచాయితీలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాల కిట్లు పంపిణీకి ఎమ్మెల్యే తో పాటు ముఖ్యమైన జనసేనపార్టీ నాయకులను ఆహ్వానించి కిట్లు పంపిణీ చేయడం వలన స్థానిక జనసేనపార్టీ నాయకులకు, కార్యకర్తలకు మంచి గుర్తింపు ఉంటుందన్నారు. జనసేనపార్టీ కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుంది అధైర్యపడవద్దు అని భరోసా ఇచ్చారు. సమస్యలేమైనా ఉంటే జనసేనపార్టీ ప్రధాన కార్యాలయంలో అందరం సమావేశమై చర్చించి పరిష్కరించు కుందామని కోరారు. క్రియాశీలక సభ్యత్వాలు చేర్పించిన 61 మందికి పేరు పేరునా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

అంకిత భావాన్ని చాటుకున్న సువారపు అంకిత

విశాలాంధ్ర-మదన పల్లె: వేంపల్లికు చెందిన సువారపు చలపతి సాధారణ ఆటోడ్రైవర్ గా జీవనం గడుపుతూ తన ముగ్గురు కుమా ర్తెలను కష్టపడి చదివించుకుంటున్నారు. చలపతి పెద్దమ్మాయి సువారపు అంకిత బీటెక్ పూర్తయి సాఫ్ట్వేర్ ఉద్యోగం లో చేరి తన మొట్టమొదటి జీతాన్ని మదనపల్లెలోని చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ నందు ఆశ్రయం పొందుతున్న చిన్నారులకు తన వంతు సహాయంగా 35 జతల యూనిఫామ్స్ వితరణ చేసి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ జనరల్ సెక్రెటరీ ఏ కవితా రాణి మాట్లాడుతూ సొంత లాభం కొంత మానుకొని తోటి వారికి తోడ్పడవోయ్..! అనే నినాదంతో అంకిత తన మొట్టమొదటి జీవితాన్ని ఇలా చిన్నారులకే వెచ్చించడం నేటి యువతకి స్ఫూర్తిదాయకం అన్నారు. సమాజం పట్ల వారికున్న అంకితభావానికి హృదయపూర్వక నమస్సుమాంజలి తెలియజేస్తూ అంకితలో ఇలాంటి భావాన్ని ఏర్పరిచిన తల్లిదండ్రులైనటువంటి చలపతి దంపతులను అభినందిస్తున్నారు.

మినీ మహానాడును విజయవంతం చేయండి

విశాలాంధ్ర-కొండాపురం: తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి ప్రతి సంవత్సరం మే నెల 27, 28, 29వ తేదీలలో రాష్ట్ర స్థాయిలో తెలుగుదేశం పార్టీ మహానాడును ఒక పెద్ద పండుగ లాగా నిర్వహించడం ఆనవాయితీ. ఈ మహానాడు కార్యక్రమంనకు ముందుగా ప్రతి నియోజికవర్గంలో నియోజికవర్గ స్థాయి మినీ మహానాడు కార్యక్రమం ఏర్పాటుచేస్తారు. అందులో భాగంగా ఈ నెల 20వ తేది రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ భూపేష్ సుబ్బరామిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేయాలని నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమం ముద్దనూరులోని జమ్మలమడుగు రోడ్డులో ఉన్న నానుబాల ఎల్లప్ప కళ్యాణ మండపం నందు 20వ తేదిన మధ్యాహ్నం మూడు గంటలకు నిర్వహించనున్నట్లు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గండ్లూరు నాగేశ్వర్ రెడ్డి, కార్యాలయ కార్యదర్శి అంకిరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలం నుండి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్ ఇంచార్జీలు, బూత్ ఇంచార్జ్‌లు, పార్టీ అనుబంధం విభాగాల సభ్యులు, పార్టీ అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

గోపవరం ఉప సర్పంచ్‌గా బీరం రాఘవేంద్రా రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు మండలం గోపవరం ఉప సర్పంచ్‌గా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన బీరం రాఘవేంద్రా రెడ్డి ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు సోమవారం గోపవరం గ్రామ పంచాయతీ ఉప ఎన్నిక జరిగింది. ఎన్నిక సంధర్భంగా పెద్ద ఎత్తున పోలీసు బందోబస్తును ఏర్పాటుచేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన 14మంది వార్డు మెంబర్లు ఎన్నికకు హాజరు అయ్యారు. టీడీపీకి చెందిన వార్డు మెంబర్లు 6 మంది సభ్యులు హాజరు అయ్యారు. టీడీపీకి చెందిన వార్డు మెంబర్లు 6మంది సభ్యులు హాజరు కాలేదు. కోరం ఉండటంతో గోపవరం గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్‌గా బీరం రాఘవేంద్రా రెడ్డిని ఎన్నిక కావడంతో ఎన్నికల అధికారి డిక్లరేషన్ ఉప సర్పంచ్ రాఘవేంద్రా రెడ్డికి అందజేశారు. ఈ సంధర్భంగా గోపవరం ఉప సర్పంచ్ బీరం రాఘవేంద్రా రెడ్డికి ఎన్నికల అధికారి అందజేసిన డిక్లరేషన్‌ను పాత్రికేయులకు చూపిస్తూ మాట్లాడుతూ వైఎసాస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన 14మంది సభ్యులు హాజరు కావడంతో ఎన్నిక ఏకగ్రీవం అయిందని తెలిపారు.

వీధి నాటకము ద్వారా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఆంధ్రప్రదేష్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్టు డైరెక్టర్ మరియు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ విభాగం ఆదేశాల మేరకు చైతన్య ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో జయశంకర్ కళాకారుల బృందం ద్వారా వైఎంఆర్ కాలనీ సర్కిల్ నందు హెచ్.ఐ.వి/ఎయిడ్స్‌పై వీధి నాటక రూపంలో అవగాహణ కల్పించడం జరిగింది. ఇందులో భాగంగా హెచ్.ఐ.వి/ఎయిడ్స్/ టి.బి గురించి తెలియజేస్తూ హెచ్.ఐ.వి కేవలం 4రకాలుగా వస్తుందని తెలిపారు. హెచ్.ఐ.వి సోకిన ప్రతి వ్యక్తికి ఏ.ఆర్.టి సెంటరులో ఉచితంగా మందులు ఇస్తారని, హెచ్.ఐ.వి/ఎయిడ్స్‌పై సమాచారం, సలహాలకు టోల్ ఫ్రీ నెంబర్ 1097కు కాల్ చేసి సందేహాలను తీర్చుకోవచ్చు అని వీధి నాటక రూపంలో జయశంకర్ కళాబృందం వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఇఆర్‌డిఎస్ ప్రాజెక్ట్ మేనేజర్ పి.నరేష్ కుమార్, పుల్లయ్య, ఐసిటిసి కౌన్సిలర్ బాలగంగిరెడ్డి మరియు సిఇఆర్‌డిఎస్ సిబ్బంది ఓలమ్మ, భాగ్యలక్ష్మి, సునీత, ఉమా మహేశ్వరి మరియు పీర్ ఎడ్యుకేటర్స్ పాల్గొన్నారు.

మహానాడును విజయవంతం చేద్దాం-ఎమ్మెల్యే వరద

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: కడప జిల్లాలో ఈ నెల 27, 28, 29వ తేదీలలో జరిగే మహానాడును జయప్రదం చేయాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం నెహ్రూ రోడ్డులోని తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే వరద మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ 1982లో ఆవిర్భవించిందని, 9 నెలలకే స్వర్గీయ ఎన్టీ రామారావు అధికారం చేపట్టారన్నారు. అనంతరం 2 సంవత్సరాలకే ఎన్నికలు రావడంతో అత్యధిక మెజార్టీతో తెలుగుదేశం పార్టీ విజయం సాధించడం జరిగిందన్నారు. ఆనాటి నుండి మహానాడు కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ ఏడాది కడప జిల్లాలో మహానాడును ఎన్టీ రామారావు జయంతిని పురస్కరించుకొని 27, 28, 29వ తేదీలలో కమళాపురం నియోజికవర్గంలో మహానాడు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా ప్రొద్దుటూరు నియోజికవర్గ పరిధిలోని నాయకులు, కార్యకర్తలు మంగళవారం స్థానిక భారత్ ఫంక్షన్ హాలులో మిని మహానాడు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో జరిగే మహానాడు గురించి వివరించి ప్రొద్దుటూరు

నియోజికవర్గం నుండి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు హాజరై మహానాడును విజయవంతం చేసేందుకు సన్నద్ధం అవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవి సుధాకర్ రెడ్డి, ఆసం దస్తగిరి రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో జరిగే మహానాడులో 20వేల మంది హాజరు అయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

వృధాగా ప్రజాధనం: సీపీఐ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రజారోగ్యంలో భాగంగా మురికి కాలువల నిర్మాణంకు పెట్టిన ఖర్చు బూడిదలో పోసిన పన్నీరు అయిందని సీపీఐ ఏరియా కార్యదర్శి పి.సుబ్బరాయుడు అన్నారు. గత రెండు సంవత్సరాల క్రితం పట్టణంలో ప్రజలకు మౌళిక వసతులలో భాగంగా ప్రజలు కట్టిన పన్నుల నుంచి వీధుల్లో మురికి కాలువల నిర్వహణానికి టెండర్లు పిలిచి నిర్మాణాలు చేపట్టారని అయితే కాంట్రాక్టర్లు ఇంజనీరింగ్ అధికారులు కుమ్మక్కై రోడ్డు వెడల్పులు తగ్గించకుండా కాలువ నిర్మాణాలు తగ్గించి అర అడుగు లోతుల్లో గోకుల్ నగర్‌లో మురుగు కాలువ నిర్మించారన్నారు. ఈ మెజర్మెంట్స్ ఇంజనీరింగ్ శాఖ ఏ రకంగా ఇచ్చిందని వారు ప్రశ్నించారు. నిబంధణలు ఉల్లంఘించి చేతి వాటం చూపించిన కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని సీపీఐగా ఈ నెల 15న ఆందోళన చేపడితే జిల్లా కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే, మున్సిపల్ కమీషనర్‌లు ఈనెల 17న జిల్లా కలెక్టరేట్ సభా భవన్‌లో సమావేశమై డ్రైనేజి ఎంత అవసరమో నివేదిక ఇవ్వాలని అధికారులు చెప్పడాన్ని సీపీఐగా ఆహ్వానిస్తున్నామని అన్నారు. అయితే జవాడుదారితనం లేకుండా ప్రజాధనం దుర్వినియోగం చేసిన అధికారులపై కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని వారు ఈ ప్రాంతంలో పర్యటించి డిమాండ్ చేశారు. అసలు గోకుల్ నగర్‌లో కొన్ని ప్రాంతాల్లో వీధి కాలువ లేవని పర్యవసానంగా చిన్న పాటి వర్షానికి వర్షపు నీరు నివాసాలను చుట్టి ప్రజలను జబ్బుల పాలకు గురి చేస్తున్నదన్నారు. రానున్న వర్షాకాలం ఇది ఒక హెచ్చరిక అని వారు తెలిపారు. ఇక్కడ వ్యాపార సముదాయాలు కూడ ఈ మురికి నీరుతో తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నాయన్నారు. న్యూ వివేకానంద క్లాత్ మార్కెట్ వారు పైప్‌లైన్ మెయిన్ రోడ్డు మీదకు వదలడం మూలంగా వారి వ్యర్ధాలు అన్ని రోడ్డు మీదకు వస్తున్నాయని ఇవన్నీ చుట్టుప్రక్కల ప్రజలకు వాహణదారులకు తీవ్రమైనటువంటి దుర్గంధం వ్యాప్తి చెందుతుందన్నారు. ప్రొద్దుటూరు పట్టణానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజి ఏర్పాటు చేయాలని అవినీతికి పాల్పడి నటువంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని లేని పక్షంలో రానున్న మున్సిపల్ కౌన్సిల్ సమావేశాన్ని ముట్టడిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ గోకుల్ నగర్ పరిసర ప్రాంతాల్లో పర్యటించిన వారిలో సీపీఐ ఏరియా సమితి నాయకులు వై.హరి, సమితి సభ్యులు శ్రీను, కృష్ణ, ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి పీటర్,సహాయ కార్యదర్శి నాని పాల్గొన్నారు.

రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోంది

వైయస్సార్ సిపి రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి త్యాగరాజు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి దళితులపై దాడులు జరుగుతున్నాయని వైసిపి రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి చిగురుపాటి త్యాగరాజు అనరు సోమవారం. ఆయన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం ఏ దిశగా వెళు తుందో తెలియని పరిస్థితి ఉందని అన్నారు. రెడ్ బుక్ రాజ్యంగా మంటు దాడులు కక్షసాధిపు చెర్యలు దళితులపై వివక్ష ఇన్ని జరిగిన నోరుమెదపని కుటామి నాయకులూ మరి పోలీస్ యంత్రాంగం ఇంతకూ మనం భారతరాజ్యాంగ నిబంధనలోనే జీవిస్తున్నామ ఆలోచింప జేసేలావుందన్నారు వేవస్థ ఈ కూటమి ప్రభుత్వ చేసె అరాచకాలలో భాగంగా మొన్నటికి మొన్న తిరుపతి లో దళితుడైన బిటెక్ విద్యార్థి పై జరిగిన సంగటన అగ్రకులస్తుడనే అహంభావంతో కూటమి నాయకత్వ అండతో దళితుడిపై మూత్రం వేసి దాడికి తెగబడిన నిచ్చదోరణి చూస్తుంటే కళ్ళు చెమర్చక మానదన్నారు. బాధితుడు కంప్లేయింట్ ఇచ్చినా కేసు నమోదుచేక పోవడం వెనక కూటమి ప్రభుత్వం యొక్క కుట్రపూరిత రాజకీయ ధోరణి చూసి రాష్ట్ర%శీ% అట్టుడికి పోతుంద న్నారు. అదే కక్షసాధిపు చేర్యలో భాగంగా నందిగామ సురేష్ అరెస్ట్ తన ఇంటిపైన రాజా అనేవేక్తి దాడికి పాల్పడి మద్యం సేవించి నందిగామ సురేష్ ని దుర్భాషలాడిన రాజా పైన కేసు నమోదుచేయక పొగ రాజ పెట్టిన కేసు ఆధారంగా అక్రమ అరెస్టుకు పాల్పడిన పొలిసులు దీనివెన టిడిపి కుట్రపూరితంగా వేవహరించరాన్నారు. నాడు చంద్రబాబు నాయుడు నేను మాదిగనవతా మాలనవతా డప్పు కోడాత చొప్పు కుడత మలలాల మెడలో హర మౌతా అని కోతలు కోసి దళితుల ఓట్లకై రాజకీయం చేసిన నీ బుద్ధి యావత్ దళిత జాతి ఈరోజు గమనిస్తుందని అన్నారు గుర్తుచేసుకో ఇప్పటికైనా రెడ్ బుక్ రాజ్యాంగ ధోరణి మనకుంటే సరిపోతుంది లేకుంటే వైసీపీ కార్యకర్త చేతుల్లోని జగన్ అనే కాలం నీ రాజకీయ చేరిత్రను తిరగ రాస్తోందని అన్నారు. ఇక నైనా పోలీస్ యంత్రాంగం బాధితులకు న్యాయం చేసే దిశగా ముందుకు వెళ్ళాలి లేనియాడలా న్యాయ పోరాటం లో భాగంగా వై యస్ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు ఎలాంటి ఉద్యమానికైనా మేము వెనుదిరగమని తెలిపారు.

త్వరలో రైతుల ఖాతాల్లోకి అన్నదాత సుఖీభవ డబ్బులు

విశాలాంధ్ర -అట్లూరు :టిడిపి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన రైతులకు త్వరలో వారి ఖాతాల్లోకి కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో మేరకు అన్నదాత సుఖీభవ ద్వారా పెట్టుబడి సాయం ఏడాదికి రూ20 వేలు మూడు దశల్లో వారి ఖాతాల్లోకి జమ చేయనున్నట్లు ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. బద్వేల్ మండలంలో జరిగిన పలు వివాహాలకు ఆదివారం హాజరైన సందర్భంగా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి విలేకరులతో మాట్లాడారు. అదేవిధంగా ప్రతి ఇంట్లో ఎంతమంది చదువుకొనే పిల్లలు ఉంటే అంతమందికి జూన్ లో తల్లికి వందనం కింద వారికిరూ 15 వేలు ప్రభుత్వం జమ చేసేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఆగస్టులో మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు సౌకర్యం కల్పించే దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మిగతా హామీలను దశలవారీగా తూచా తప్పకుండా అమలు చేసి తీరుతామని వెల్లడించారు. రూ3 వేల పింఛన్ రూ4 వేలకు పెంచి మూడు నెలలకు ఒకేసారి 65 లక్షల కుటుంబాలకు ఇచ్చిన హామీ అమలు చేశారన్నారు. ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందిస్తుందని తెలిపారు. అనంతరం బద్వేల్ మున్సిపాలిటీ పంగవాండ్లపల్లి గ్రామానికి చెందిన పెద్దిరెడ్డి జయరామిరెడ్డి పద్మావతి కుమారుడు సుధాకర్ రెడ్డి, లక్ష్మీ పల్లవి ల వివాహం బద్వేల్ మైదుకూరు రోడ్డు ఎస్ ఎం ఎస్ కళ్యాణ మండపంలో జరిగిన వివాహ మహెూత్సవానికి మంచూరు సూర్యనా రాయణ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బద్వేల్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, అట్లూరు మండల క్రియాశీల నాయకులు అరవ శ్రీనివాసులు రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, చెన్న కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో అసమానతలు పోవాలంటే

సోషలిజం సమాజం రావాలి

విశాలాంధ్ర-మదనపల్లె: సమాజంలో అసమానతలు పోవాలంటే సోషలిజం సమాజం రావాలని మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు యస్. వెంకటరావు. తెలిపారు. స్థానిక విశ్వ విద్యాసంస్థలలో 3వ రోజు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర శిక్షణ తరగతులు కొనసాగించారు. ఈ క్లాసులకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న వారు మాట్లాడుతూ సమాజంలో ఆకలి కేకలు పోవాలన్న పేదరికం నిర్మూలన కావాలంటే సోషలిజమే పరిష్కారం అన్నారు. ఈ సమాజం మార్పు కోసం విద్యాలందరూ పోరాడికి సిద్ధం కావాలన్నారు. ప్రస్తుత సమాజం నుండి అసమానతలు పోవటానికి విద్యార్థులు చైతన్యం పరిస్థితి సమాజం కోసం పోరాటం చేయాలన్నారు. ఈ పెట్టుబడిదారి సమాజంలో నిరుద్యోగం పెరిగి దేశంలో యువత ఇతర దేశాలకు వలసలు పోతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నికల్లో సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చినాక మర్చిపోయారన్నారు.ప్రతి రోజు అరగంటకు మహిళ పైన దాడి జరుగుతుందన్నారు విద్యాసంస్థల్లో చదువులకు బదులుగా ఆత్మహత్యలు కావున ఈ సమాజం మారితే సమస్యలు పరిష్కారం అవుతాయని ఎస్ఎఫ్ఐ లక్ష్యం సోషలిజమే అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఏ ప్రసన్నకుమార్ ఎ.అశోక్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్ నరసింహ, డి రమణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు

మాకం అశోక్ కుమార్ మృతి

- నివాళులర్పించిన వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్

విశాలాంధ్ర-మదనపల్లె: : మదనపల్లె పట్టణానికి చెందిన ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు,పారిశ్రామికవేత్త మాకం అశోక్ కుమార్ (75) మృతి తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం మాకం అశోక్ కుమార్ స్వగృహం వద్ద పార్థివ దేహానికి నివాళి అర్పించి,కుటుంబ సభ్యులను నిస్సార్ అహమ్మద్ పరామర్శించారు. ఈ సందర్భంగా మాకం అశోక్ కుమార్ తో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.ఆదివారం ఉదయం మదనపల్లె నుండి కంచి కామాక్షమ్మ దర్శనార్థం కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లి,కామాక్షమ్మ అమ్మవారిని దర్శనం చేసుకుని సాయంత్రం తిరుగు ప్రయాణంలో వేలూరు సమీపంలో ఆశోక్ కుమార్ తీవ్ర అస్వస్థత గురయ్యారని,కుటుంబ సభ్యులు చికిత్స కోసం ఆసుపత్రికి తీసుకుని వెళ్తుండగా మార్గమధ్యంలో మృతి చెందడం బాధాకరమన్నారు.మాకం అశోక్ కుమార్ మదనపల్లె పట్టణంలో ఆర్యవైశ్యులకు సంబంధించి ప్రముఖ వ్యక్తిగా గుర్తింపు తెచ్చుకున్నారని నీతి,నిజాయితీతో పలు వ్యాపారాలు చేస్తూ ఆదర్శనీయులుగా గుర్తింపు పొందారన్నారు. ఆర్యవైశ్యుల అభివృద్ధి కోసం అహర్నిషలు కృషి చేశారని కొనియాడారు.మాకం అశోక్ కుమార్ మృతి పట్ల సంతాపాన్ని వ్యక్తం చేశారు.నిస్సార్ అహమ్మద్ తోపాటు గ్రానైట్ మహేష్,పాండు,యూనస్,సాధిక్,అబ్దుల్లా,జబి,ఖాజ్రి వైసిపి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మహానాడును విజయవంతం చేద్దాం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో మినీ మహానాడు నిర్వహించడం జరిగింది.నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ఐదు మండలాల నుండి పెద్ద ఎత్తున హాజరైన టీడీపీ నాయకులు కార్యకర్తలు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ మాట్లాడుతు మహానాడుకు ముందు మినీ మహానాడు నిర్వహించడం ఆనవాయితీ తను ఎమ్మెల్యేగా ఎన్నికైన మొదటిసారి తన ఆధ్వర్యంలో మినీ మహానాడు జరుగడం సంతోషం గా ఉంది.ఈ సంవత్సరం మహానాడు మన కడప జిల్లాలో జరగడం అదృష్టంగా భావించా జిల్లాలో మహానాడు నిర్వహించడం జిల్లా అభివృద్ధికి దోహదపడుతుంది.మహానాడు సందర్భంగా మైదు కూరులో ఎన్టీఆర్ పుట్టినరోజు 28వ తారీకున తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణ జరుగుతుంది.ఎమ్మెల్యేగా గెలిపించినందుకు మైదుకూరు నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు అభివృద్ధి చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చా తను ఎమ్మెల్యే అయిన తర్వాత నియోజకవర్గ వ్యాప్తంగా చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.నియోజకవర్గంలో స్మశానాలు, విద్య, వ్యవసాయ, తాగు సాగు నీటి రంగాలకు పెద్దపీట వేసినట్లు తెలిపారు. రాజోలు ఆనకట్ట నిర్మాణానికి ఇబ్బందులు ఉండడంతో అలగనూరు ప్రాజెక్టును 36 కోట్లు తో అభివృద్ధి చేసి కే.సి కెనాల్ కు తెలుగు గంగకు నీటిని అందిస్తామని అన్నారు.ఈనెల 27 28 29 తారీకులలో కడపలో జరిగే మహానాడుకు నియోజకవర్గం నుంచి 30 వేల మంది హాజరుకావాలని పిలుపునిచ్చారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఒప్పించి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని భరోసా ఇచ్చారు.

వాలంటీర్స్‌కు జనసేన పార్టీ

సభ్యత్వ కిట్లు పంపిణీ

విశాలాంధ్ర-మదనపల్లె: జనసేన పార్టీ అధ్యక్షులు ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ కిట్లు మదనపల్లి కమ్మవీధిలో జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ రాయలసీమ కో కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి సమక్షంలో జనసేన కేంద్ర పార్టీ పరిశీలకుల ఆధ్వర్యంలో వాలంటీర్స్ కు జనసేన పార్టీ సభ్యత్వ కిట్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా రాందాస్ చౌదరి మాట్లాడుతూ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సభ్యత్వ నమోదు కార్యక్రమాన్నీ క్రియా వాలంటీర్లు అందరూ కూడా వారి వారి సామర్థ్యాలకు మించి సభ్యత్వాలను నమోదు చేయడం అభినందనీయం అన్నారు. పవన్ కళ్యాణ్ చెప్పినట్లు దేశానికి మంచి భవిష్యత్తుని యువతని ఇస్తానని చెప్పడం ఆ యువత గానీ బంగారు భవిష్యత్తు గాని ఈ క్రియా వాలంటీర్స్ ద్వారా వస్తుందని అన్నారు . ప్రతి ఒక వాలంటీర్ వంద, రెండు వందల , వెయ్యి మంది సభ్యత్వాలు నమోదు చేశారు కాబట్టి ప్రజా సమస్యలు గురించి పోరాటం చేయాలి సామరస్యంగా పరిష్కరించాలని అందరూ కూడా సహకారం అందించాలని, మదనపల్లి నియోజక వర్గం తరుపున క్రియా వాలంటీర్లు అందరికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మైఫోర్స్ మహేష్, ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం, లీగల్ సెల్ అధ్యక్షులు అమరనారాయన ,జిల్లా జాయింట్ సెక్రటరీ సనా ఉల్లా, రూరల్ మండల అధ్యక్షులు గ్రానైట్ బాబు, టౌన్ అధ్యక్షులు నాయని జగదీష్, రామసముద్రం మండల అధ్యక్షులు చంద్ర శేఖర్, నిమ్మనపల్లి మండల అధ్యక్షులు ప్రదీప్ సింగ్, మల్లికా, నాగవేణి, కిరణ్ కుమార్ రెడ్డి,జనార్ధన్, బాబు, కుమార్, అఫ్రోజ్, నరేంద్ర, నవాజ్ , ధాకరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉద్దేశ్యపూర్వకంగానే

హనుమాన్ శోభాయాత్రకు ఆటంకాలు

దైవకార్యక్రమంలో పోలీసులు లాఠీఛార్జ్ చేయడం దురదృష్టకరం

తప్పుడు సమాచారంతో శోభాయాత్రను పక్కదోవ పట్టించారు

బిజెపి జాతీయ నాయకులు చల్లపల్లి నరసింహారెడ్డి ఆరోపణ

విశాలాంధ్ర- మదనపల్లె : మదనపల్లెలో హనుమాన్ శోభాయాత్రపై జరిగిన లాఠీఛార్జీని తీవ్రంగా ఖండిస్తున్నామని బిజెపి జాతీయ నాయకులు చల్లపల్లి నరసింహారెడ్డి ప్రకటించారు.సోమవారం పట్టణంలోని సొసైటీ కాలనీ నందు గల బిజెపి కార్యాలయం నందు విలేకరుల సమావేశంలో బిజెపి జాతీయ నాయకులు చల్లపల్లె నరసింహా రెడ్డి మాట్లాడుతూ ఈనెల 17వ తేదీ మదనపల్లిలో హనుమాన్ జయంతి సందర్భంగా జరిగిన శోభాయాత్రలో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి,లాఠీఛార్జ్ చేయడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిందన్నారు.పోలీసులు అనుమతి కోసం 15 రోజులు ముందే దరఖాస్తు చేసుకున్నామని అయితే ముందు రోజు రాత్రి రూట్ మ్యాప్ ను మార్చుకోమని పోలీసులు చెప్పడాన్ని తప్పుపట్టారు.కదిరి రోడ్డులోని టిప్పు సుల్తాన్ మైదానం ఎదుట జాతీయ రహదారి మీదుగా నీరుగుట్టువారిపల్లివైపు హనుమాన్ శోభాయాత్ర వెళ్లకూడదని అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నించారు.కొందరు పోలీసులు ఉన్నతాధికారులను తప్పుదోవ పట్టించారన్నారు.మదనపల్లి పాకిస్తాన్,పశ్చిమబెంగాల్ కాదని,చరిత్రలో ఇప్పటి వరకు ఇలాంటి సంఘటన జరగలేదని గుర్తు చేశారు.హనుమాన్ భక్తులపై పోలీసులు చేసిన లాఠీఛార్జ్ ను తీవ్రంగా పరిగణిస్తున్నామన్నారు.భవిష్యత్తులో ఇలాంటి అడ్డంకులు కలిగిస్తే హిందూ సమాజం సహించబోదని హెచ్చరించారు.ఇందుకుగాను మదనపల్లి చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా భారీఎత్తున త్వరలోనే హనుమాన్ యాత్ర ప్రదర్శన నిర్వహిస్తామని,త్వరలోనే తేదీని ప్రకటిస్తామన్నారు. హనుమాన్ భక్తులపై జరిగిన లాఠీచార్జిని తేలిగ్గా తీసుకోబోమని స్పష్టం చేశారు.హనుమాన్ శోభాయాత్రపై కొందరు ఇచ్చిన తప్పుడు సమాచారంతోనే పోలీస్ అధికారులు అత్యుత్సాహం మరియు ఆఖరి నిమిషంలో రూట్ మార్చడం వల్లనే లాఠీఛార్జ్ జరిగిందన్నారు.ఈ సంఘటన హిందూ సమాజాన్ని భాదించిందని పేర్కొన్నారు.గతంలో ఎన్నడు పట్టణంలో ఇటువంటి చోటు చేసుకోలేదన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల కృష్ణమూర్తి,అసెంబ్లీ కన్వీనర్ భగవాన్,పార్టీ సీనియర్ నాయకులు గుత్తా హరికృష్ణ,బర్నేపల్లి రవికుమార్,పూల నాగరాజు,రూరల్ మండల అధ్యక్షులు తరిగొండ వెంకట రమణా రెడ్డి,నిమ్మనపల్లి మండల సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి,నిమ్మనపల్లి మండలం అధ్యక్షులు సునీల్ రెడ్డి,యువ మోర్చా నాయకులు కోసూరి భవానీ పాల్గొన్నారు.

వీరబల్లి ఎస్ఐగా నరసింహా రెడ్డి

విశాలాంధ్ర-వీరబల్లి : వీరబల్లి ఎస్ఐ గా జె.నరసింహా రెడ్డి సోమవారం వీరబల్లి పోలీస్ స్టేషన్ లో బాధ్యతలు స్వీకరించారు. ఈయన అన్నమయ్య సైబర్ క్రైమ్ సెల్ నుంచి బదిలీ పై వీరబల్లి కి వచ్చారు. ఈయన గతంలో సుండుపల్లి, రాయచోటి ఎస్ఐ గా పని చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ జె.నరసింహా రెడ్డి మాట్లాడుతూ వీరబల్లి మండలంలో శాంతిభద్రతలు పరిరక్షణ కోసం పనిచేస్తానని, అసాంఘిక కార్యకలాపాల పై ఉక్కు పాదం మోపుతామని హెచ్చరించారు.

'చలో విజయవాడ' విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-కడప: విజయవాడలో జూన్ 5న జరగనున్న 'చలో విజయవాడ' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం మైదుకూరు తాలూకా అధ్యక్షుడు డి.వెంకటేశ్వర్లు ఉద్యోగులకు పిలుపునిచ్చారు. చలో విజయవాడ పోస్టర్లను మైదుకూరు మున్సిపల్ కమిషనర్, మండల్ పరిషత్ అభివృద్ధి అధికారి ఆవిష్కరించారు. మైదుకూరు తాలూకా అధ్యక్షుడు డి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దీర్ఘ కాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యల సాధన కోసం విజయవాడలో రాష్ట్ర కౌన్సిల్ సమావేశం జరుగుతుందని, ప్రభుత్వ ఉద్యోగులు తరలిరావాలని సూచించారు. కార్యక్రమంలో తాలూకా కార్యదర్శి రాటాల నరసింహ ప్రతాప్, వైస్ ప్రెసిడెంట్స్, సంయుక్త కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

నామకరణ మహోత్సవ వేడుకల్లో వైసిపి నాయకులు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు కొత్త రవికుమార్ కుమారుడు కొత్త బాలాజీ కుమార్తె నామకరణ మహోత్సవ వేడుకలు వాసవి ఫంక్షన్ హాల్ నందు సోమవారం ఘనంగా నిర్వహించగా కొత్త రవి ప్రత్యేక ఆహ్వానం మేరకు పులివెందులలోని పులివెందుల వైసిపి నాయకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పులివెందుల పురపాలక ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హోల్ గంగాధర్ రెడ్డి, వేముల జడ్పిటిసి బయపురెడ్డి, వెంగమునులు హాజరై కొత్త రవి మనవరాలను అక్షింతలు వేసి ఆశీర్వచనాలు అందించారు అనంతరం వారు ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో పాల్గొన్నారు.

బిటెక్ రవిని కలిసిన యురేనియం ప్రాంత ప్రజలు

విశాలాంధ్ర-పులివెందుల: వేముల మండలం తుమ్మలపల్లి యురేనియం ప్రాజెక్ట్ సంబంధించిన టైయిల్ పాండ్ వల్ల జరిగే అనర్థాల గురించి యురేనియం ట్రేడ్ యూనియన్ నాయకుడు శ్రీనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో పులివెందుల టీడీపీ కార్యాలయంలో సోమవారం పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి)ని కలిసి వివరించారు. ఈ టెలింగ్ పాండ్ వల్ల పచ్చని పంటలు పూర్తి స్థాయిలో దెబ్బతింటున్నావి. అలాగే నీరు కలుషితమై త్రాగునీరు, సాగునీరు పూర్తి స్థాయిలో కలుషితమెతున్నాయిని అని నష్టపరిహారం ఇవ్వాలని,మా భూములు కూడా తీసుకోని మాకు ఉద్యోగావకాశాలు కల్పించాలని దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి చుట్టు పక్కల గ్రామంలోని ప్రజలను కాపాడ వలసిందిగా బీటెక్ రవిని యురేనియం ప్రాంత ప్రజలు కోరారు. యురేనియం ప్రాంత గ్రామ ప్రజల కోరిక మేరకు రేపు ఉదయం టైలింగ్ పాండ్ ను అధికారులతో కలిసి పరిశీలించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తాను అని మీకు తప్పకుండా న్యాయం చేస్తామని భరోసా ఇవ్వడం జరిగింది.

రైస్ కార్డు సర్వర్‌తో ప్రజల అవస్థలు

- అవస్థలు పడుతున్న సచివాలయం సిబ్బంది
- కంప్యూటర్ల రిపేర్‌కు నోచుకోని సచివాలయం

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండల పరిధిలోనే ఉన్న 14 సచివాలయాల్లో రైస్ కార్డు సర్వర్‌తో అవస్థలు పడుతున్న ప్రజలు సర్వర్ కంప్యూటర్లు మొరాయింపుతో ఇబ్బందులు పడుతున్న సచివాలయం ఉద్యోగస్తులు. గత ప్రభుత్వంలో ప్రతి సచివాలయంకి ఫైబర్ నెట్ కనెక్షన్ పేరుతో సచివాలయానికి రైస్ కార్డు సర్వర్ కనెక్షన్ లేకపోవడంతో ప్రజలు ఆన్లైన్ పనుల కోసం సచివాలయాలను వెళ్లి అక్కడ సర్వర్ పనిచేయకపోవడంతో తిరిగి వెళుతున్నారని రైతులకు క్రాఫ్ లోన్ రెన్యువల్‌కు వన్ బి అడంగల్ రేషన్ కార్డు దరఖాస్తులు రకాల పింఛన్లకు, విద్యార్థులకు కాస్ట్ ఇన్కమ్ దరఖాస్తులు చేసేందుకు ఆ గ్రామంలో ఉన్న

సచివాలయాల్లోకి వెళ్లడంతో సర్వర్ పని చేయడం లేదని సచివాలయ ఉద్యోగస్తులు తెలపడంతో ప్రజలు నిరాశగా తిరిగి వెళుతున్నారని సోమిరెడ్డి పల్లె సచివాలయం-1 పరిధిలో ఒక్క కంప్యూటర్ తో నలుగురు ఉద్యోగస్తులు పనిచేయడం ఉన్న కంప్యూటర్లు రిపేర్ నోచుకోకపోవడం సచివాలయం సిబ్బంది ప్రజల శాఖల వారీగా పనులు పనిచేయాలన్న ఒకే కంప్యూటర్లు పనిచేయలేకపోవడం అటు అధికారులు ప్రజలకు అవస్థలు తప్పడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. సంబంధించిన అధికారులు కంప్యూటర్లు రిపేర్ విషయంపై పట్టించుకోవడం లేదన్నారు. ప్రజల అవస్థలు సచివాలయ సమస్యలను ఎప్పుడు తీరుతాయని పలువురు ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

పులివెందులలో పోటెత్తిన జనం

- తిరంగా ర్యాలీకి తరలివచ్చిన ప్రజానీకం

విశాలాంధ్ర-పులివెందుల: దేశ సైనికుల పోరాటానికి మద్దతుగా చేపట్టిన తిరంగా ర్యాలీకి పులివెందుల పురవీధుల్లో పరజనం పోటెత్తారు. భారత్ సైనికులకు సంఘీభావంగా ఆపరేషన్ సిందూర్‌ను పురస్కరించుకుని సోమవారం ఈ కార్యక్రమం చేపట్టారు. స్థానిక పాత బస్టాండు నుంచి పూలంగళ్ల వరకు ర్యాలీ సాగింది. ర్యాలీలో జైహింద్, భారత్ మాతాకీ జై అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. నియోజకర్గం నుంచి దాదాపు అన్ని గ్రామాల ప్రజలు విశేష సంఖ్యలో తరలిరావడంతో పులివెందుల పట్టణం కిక్కిరిసింది. ఇటీవల కాలంలో పాకిస్థాన్ దుశ్చర్యలను నిరసిస్తూ పాక్ ఉగ్రమూకలపై భారత్ సైన్యం విరుచుకుపడింది. దీంతో భారత్ ఘన విజయం సాధించింది. పహల్గాంలో పాక్ ఉగ్రమూకల దుశ్చర్యలకు గట్టి సమాధానమిచ్చేలా ఆపరేషన్ సిందూర్ పురస్కరించుకుని దేశ సైనికులు వీరోచిత పోరాటం చేశారు. పాక్ ఉగ్రవాదులతో పాటు ఉగ్రవాద స్థావరాలను భారత్ సైన్యం మట్టుపెట్టింది. మరిన్ని ఉగ్రవాద కార్యకలాపాలు నిర్వహించే వాటిని కూడా భారత్ సైన్యం ధ్వంసంచేసింది. ఈ ఘనవిజయానికి సంఘీభావంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. పులివెందుల అసెంబ్లీ ఇన్‌చార్జి బిటెక్ రవి, ఆయన సతీమణి లతారెడ్డి, ఏపీ మార్క్‌ఫెడ్ డైరెక్టరు వంగల శశిభూషణం రెడ్డి, బిజెపి సీనియర్ నేత భానుప్రకాస్, కేతిరెడ్డి తిరుపాల్‌రెడ్డి, తుంగభద్ర హెచ్ఎల్‌సి చైర్మన్ జోగిరెడ్డి, టిడిపి పట్టణ మాజీ అధ్యక్షుడు మద్దూరు వెంకటరామిరెడ్డి, లింగాల మండల టిడిపి నాయకులు విశ్వనాథరెడ్డి, సంజీ వరెడ్డి, అమర్‌నాథ్‌యాదవ్, ప్రజలు పాల్గొన్నారు.

వైభవంగా సిద్దేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర-రాజంపేట: నియోజకవర్గ కేంద్రంలో సోమవారం శేషన్న గారి పల్లె గ్రామస్తుల ఆహ్వానం మేరకు శేషన్న గారి పల్లి నందు నూతనంగా నిర్మించిన దేవాలయం నందు శ్రీ పోతుకొండ సిద్దేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టకు ముఖ్య అతిథిగా రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు పాల్గొన్నారు. ముందుగా విగ్రహ ప్రతిష్ట లో పాల్గొని స్వామివారి ఆశీర్వాదం తీసుకున్న తీసుకున్నారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు చేయించారు. ముఖ్యంగా ఆయన మాట్లాడుతూ స్వామివారి అనుగ్రహం గ్రామ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని అన్నారు. అంతేకాకుండా ప్రజలకు ఆయురారోగ్యాలు ప్రసాదించి సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు ఆలయ కమిటీ సిబ్బంది పాల్గొన్నారు.

మీసిల్స్, రూబెల్లా స్పెషల్ డ్రైవ్‌ను సద్వినియోగం చేసుకుందాం

విశాలాంధ్ర-రాయచోటి: మీసిల్స్, రూబెల్లా (తట్టు, రూబెల్లా) టీకాల ప్రత్యేక శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నమయ్య జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఉషశ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం డిఎమ్ హెచ్ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ భారత ప్రభుత్వం 2026సంవత్సరము పూర్తి నాటికి దేశం నుండి మీసిల్స్, రూబెల్లా వ్యాధులను తరిమివే యాలనే లక్ష్యంలో భాగంగా 2025 లో మూడు విడతలలో స్పెషల్ డ్రైవ్ చేపట్టడం జరుగు తుంది. మొదటి రౌండ్ మే నెల 26 నుండి 31వరకు, రెండవ రౌండ్ జూన్ మాసంలో 23 నుండి 28వరకు,మూడవ రౌండ్ జులై మాసం లో 21నుండి 26వరకు నిర్వహించడం జరుగుతుంది అన్నారు.

నీలం సంజీవ రెడ్డి గొప్ప పరిపాలనాధ్యక్షులు: తులసి రెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: స్వర్గీయ నీలం సంజీవ రెడ్డి గొప్ప పరిపాలనా దక్షుడు, నీతికి,నిర్భీతికి నిలువుటద్దం అని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి కొనియాడారు. సంజీవ రెడ్డి 112 వ జయంతిని సోమవారం వేంపల్లి లో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ సంజీవ రెడ్డి క్విట్ ఇండియా ఉద్యమం లో పాల్గొని నాలుగేళ్ళు జైలు జీవితం గడిపాడన్నారు. ఎంఎల్ఏగా ఎంపిగా, రాష్ట్ర మంత్రిగా, ఉప ముఖ్య మంత్రిగా, ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా, లోక్ సభ స్పీకర్‌గా, రాష్ట్రపతిగా అనేక పదవులు అలంకరించి గొప్ప పరిపాలనా దక్షుడు అనిపించుకున్నారన్నారు. ఏపీసీసీ అధ్యక్షునిగా, ఏఐసీసీ అధ్యక్షునిగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేశారని తెలిపారు. స్వయం కృషి, స్వీయ ప్రతిభ తో ఒక సామాన్యుడు మాన్యుడు, అసామాన్యుడు కాగలడని, రైతు బిడ్డ రాష్ట్రపతి కాగలడని, పల్లెటూరి వాసి ఢిల్లీ నేత కాగలడని సంజీవ రెడ్డి నిరూపించారని వెల్లడించారు. బస్సు రూట్ల విషయంలో సుప్రీం కోర్టు ప్రభుత్వానికి ప్రతికూలంగా వ్యాఖ్యలు చేసినందుకు ముఖ్య మంత్రి పదవికి రాజీనామా చేసి రాజకీయాలలో నైతిక విలువల కు పెద్దపీట వేసిన నీతిమంతుడు అన్నారు. శ్రీశైలం డ్యాం, నాగార్జున సాగర్, వేంకటేశ్వర విశ్వవిద్యాలయం సంజీవ రెడ్డి మానస పుత్రికలు. ఔషధ మొక్కల్లో శ్రేష్టం సంజీవిని మొక్క, రాజకీయ నాయకుల లో శ్రేష్ఠుడు సంజీవ రెడ్డి అని అన్నారు. ఆయన జీవితం అందరికీ ఆదర్శం, అనుసరణీయం, మార్గదర్శకం, స్ఫూర్తిదాయకం అని తులసి రెడ్డి అన్నారు. సంజీవరెడ్డి కి భారత రత్న ప్రదానం చేయాలని తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పులివెందుల అసెంబ్లీ నియోజక వర్గం సమన్వయ కర్త ధ్రువ కుమార్ రెడ్డి,వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు రామ కృష్ణ,వెంకటేష్, మహబూబ్ బాషా, రామాంజనేయ రెడ్డి, అమర్‌నాథ్ రెడ్డి, ఉత్తన్న, నాగ రాజు, రమణ, వినయ్, బద్రి, వేమయ్య, వేమ రాజా, మదార్, సాయి తదితరులు పాల్గొన్నారు.

కెజిపిజి సెట్ - 2కె25 ఫలితాలు విడుదల

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కందుల గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ (కెయస్ఆర్ఎం మేనేజ్మెంట్ స్టడీస్) నిర్వహించిన కెజిపిజి సెట్ - 2కె25 ఫలితాలను కలశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి, కరస్పాండెంట్ కందుల రాజేశ్వరమ్మ సోమవారం విడుదల చేశారు. గడిచిన 2023 నుంచి ఈ పరీక్ష నిర్వహిస్తున్నాం అని, ఈ సంవత్సరం 200 పరీక్ష రాయగా 104మంది అర్హత సాధించారని తెలిపారు. వారందరికీ మా విద్యా సంస్థ ద్వారా శుభాకాంక్షలు తెలుపుతూ మొదటి ర్యాంక్ సాధించిన విద్యార్థికి ఉచిత విద్య కల్పిస్తున్నాం అని, స్వీయ అవగాహన కలిగి నైపుణ్యాలను పెంచుకోవడానికి, మీ నైపుణ్యాలను అన్వేషించడానికి సమయం కేటాయించాలని కోరారు.

ఏఐసీటీఈ అనుమతి

కెఎస్ఆర్ఎం(స్వయం ప్రతిపత్తి) ఇంజనీరింగ్ కళాశాలకు 2025-26 విద్యా సంవత్సరానికి ఎంబిఏపీజీ కోర్స్ ప్రారంభించేదుకు ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఏఐసీటీఈ) నుంచి 120 సీట్లకు అనుమతి లభించినట్లు డాక్టర్ చంద్ర ఓబుల్ రెడ్డి తెలిపా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా పరిశ్రమ ల అర్థవంతమైన సంబంధాలను నిర్మించుకోవడానికి, ప్రపంచంపై సానుకూల ప్రభావాన్ని చూపడానికి అనుగుణంగా మేనేజ్మెంట్ విద్యను అందించాలనే లక్ష్యంతో అనుమతి పొందమని వివరించారు. కార్యక్రమంలో కరస్పాం డెంట్ కందుల రాజేశ్వరి, మేనేజింగ్ డైరె క్టర్ డాక్టర్ చంద్ర ఓబుల్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ వివిఎస్ మూర్తి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.నాగేశ్వర ప్రసాద్, కెఎస్ ఎం మహిళా ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవి రత్నమ్మ ,ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్ ఇన్చార్జి రాయపాటి నాగరాజు అధ్యాపకులు పాల్గొన్నారు.